RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :182 గురువారం , అక్టోబర్ 23, 2025, పేజీలు -20 వెల :5/-

# ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనంపై సీఎం సమీక్ష

## వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కొత్త భవన నిర్మాణం, అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు, పలు సూచనలు చేశారు సీఎం. రెండేళ్లలో ఉస్మానియా నూతన ఆసుపత్రి పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు - మిగతా2లో

## ఈరోజే తెలంగాణ కేబినెట్ సమావేశం..!

### ●కీలక ప్రకటన చేసే ఛాన్స్ ●మరో పథకానికి శ్రీకారం

**తెలంగాణ పత్రిక బ్యూరో,(తెలంగాణ పత్రిక):** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు తెలంగాణ మంత్రి వర్గం సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈరోజు జరగబోయే కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు,సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది.దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సు కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది.అలాగే, ఎస్ ఎల్ బి సి పునరుద్ధరణ పనులు, ఎస్సారెస్పీ రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. మిగతా2లో



## రవాణా వ్యవస్థలో పారదర్శకత కోసమే

# చెక్ పోస్టుల బంద్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రవాణా వ్యవస్థలో ఆధునికత, పారదర్శకతను తీసుకురావడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వాహన్ అమలు కొనసాగిస్తోందని, త్వరలోనే సారథి సిస్టమ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రవాణా శాఖలో కృత్రిమ మేధ టెక్నాలజీని వినియోగిస్తూ పారదర్శక వ్యవస్థను నెలకొల్పుతున్నామని చెప్పారు. కార్యాలయాల్లో రెగ్యులర్‌గా వచ్చే దరఖాస్తుదారుల వివరాలు స్వయం–మిగతా2లో

## బకాయిలు అడిగితే బ్లాక్ మెయిలా..

### ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అల్టిమేటం జారీ చేశారు. బకాయిలు చెల్లింపు విషయంలో ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని... విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. మాట తప్పే వాళ్లనేమనాలి... 'బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే చ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి –మిగతా2లో

## తెలంగాణ ఆవిర్భావంలో

# ప్రొ. కోదండరామ్ పాత్ర చరిత్రలో నిలిచిపోయేది




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కోదండ రామ్ నిస్వార్థంగా, నిజాయితీగా కృషి చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావంలో కోదండ రామ్ పాత్ర చరిత్రలో నిలిచిపోయేదని ఆయన చెప్పారు. బుధవారం తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో టీపీసీసీ చీఫ్ కోదండరామ్ ని మహేష్ కుమార్ గౌడ్ కలిశారు.'పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఎలా గాడి తప్పిందో ప్రజలకు తెలుసు. పదేళ్ల బీఆర్ఎస్ నిరంకుశ పాలన విముక్తి కోసం 2023లో మేమంతా కలిసి పోరాడాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారి సహకారం మరచిపోం. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండ రామ్ సలహాలు, సూచనలు విలువైనవి. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగుతోంది' 2లో



## రేవంత్‌రెడ్డి సగం పాలనతో

# ఆగమవుతున్న రైతులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సగం పాలనతో రాష్ట్ర ప్రజలతో పాటు రైతులు ఆగమాగం అవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఏ పని చేసినా సగమే చేస్తారు తప్ప పూర్తిగా చేసింది ఎక్కడా లేదని ఎద్దేవా చేశారు. రైతులు పండించిన ప్రతి పంటను రాష్ట్ర సర్కారే కొనుగోలు చేయడంతో పాటు బోనస్ ఇస్తామని గొప్పలు చెప్పి, ధాన్యం కొనుగోలుపై నిబంధనలు పెట్టడం సిగ్గుచేటని అన్నారు. ప్రతి ఎకరాకు 18 క్వింటాళ్ల మక్కను కొనుగోలు చేస్తామని రైతుల ఉసురు పోసుకుంటున్నారని మండిపడ్డారు. రైతులు పండించిన సగం పంటను కొనుగోలు చేసి మిగతా పంట బయట అమ్ముకోవాలంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. –మిగతా2లో

## వేగం పెంచిన ఈడీ..

## సృష్టి నమ్రతపై ప్రశ్నల వర్షం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**




తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరే ట్ (ఈడీ) తన దర్యాప్తును వేగవంతం చేసింది. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగే ఈ కేసులో ప్రధాన –మిగతా2లో

## భారీ వర్షాలు.. గోడలు కూలి ముగ్గురు మహిళలు మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తమిళనాడులో భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలకు వేర్వేరు చోట్ల ఇళ్ల గోడలు కూలి ముగ్గురు మహిళలు మృతి చెందారు. నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి బుధవారం ఉదయం 10.30 గంటల సయమంలో కడలూరు జిల్లాలో పుదుచత్రం సమీపంలో అందర్మల్లిపల్లెంలో ఇంటి గోడ కూలి అశోత్తై (69), ఆమె కుమార్తె –మిగతా2లో

## రేపటి నుంచి పార్టీ ఫిరాయింపు

# ఎమ్మెల్యేల విచారణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రస్తుత రాజకీయాల్లో కీలక అంశంగా మారిన ఫిరాయింపుల వ్యవహారం తుది దశకు చేరుతోంది. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) ఎమ్మెల్యేల అనర్హతపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రేపటిజి నుంచి చివరి దశ విచారణలు చేయబోతున్నారు. ఈనెల 24 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే విచారణల సమయంలో అసెంబ్లీ పరిసరాల్లో ఆంక్షలు –మిగతా2లో





## రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకి

# తప్పిన పెను ప్రమాదం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండవుతుండగా హెలిప్యాడ్ కుంగింది. దీంతో కొచ్చిలోని ప్రమదం స్టేడియంలో ల్యాండింగ్ తర్వాత హెలికాప్టర్ ఓ వైపు కూరుకుపోయింది. పోలీస్, అగ్నిమాపకశాఖ సిబ్బంది దానిని నెట్టి పక్కకు చేర్చారు. రాష్ట్రపతిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

## అయ్యప్ప సేవలో ద్రౌపది ముర్ము..

## శబరిమలను దర్శించుకున్న తొలి రాష్ట్రపతి

వివరాలు2లో

## శ్రీలంకలో దారుణం: కార్యాలయంలోనే మున్సిపల్ చైర్మన్ హత్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శ్రీలంకలో పట్టపగలే దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ప్రతిపక్ష పార్టీకి చెందిన రాజకీయ నాయకుడిని ఆయన కార్యాలయంలోనే ఓ దుండగుడు కాల్చి చంపాడు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, వెలిగమ నగర కౌన్సిల్ చైర్మన్, ప్రతిపక్ష సమగి జన బలవేగయ పార్టీకి చెందిన లసంత విక్రమశేఖర (38) ఈరోజు తన కార్యాలయంలో ప్రజలతో సమావేశమయ్యారు. అదే సమయంలో లోపలికి దూసుకొచ్చిన ఓ ఆగంతకుడు రివాల్వర్‌తో ఆయనపై పలుమార్లు కాల్పులు జరిపాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన విక్రమశేఖర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. దాడి సమయంలో కార్యాలయంలో ఇతరులు ఉన్నప్పటికీ వారికి ఎలాంటి హాని జరగలేదు. కాల్పులు జరిపిన వెంటనే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ హత్య వెనుక ఉన్న కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. హంతకుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉగాండాలో ఘోర రోడ్డు ప్రమాదం

## 63 మంది మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉగాండాలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గులు రోడ్డుపై పలు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 63 మంది మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గులు హైవేపై ఓ బస్సు డ్రైవర్ లారీని ఓవర్‌టేక్ చేస్తూ.. ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. వెంటనే డ్రైవర్ బస్సును మరో వైపునకు తిప్పడడంతో పక్కన.. –2లో

# రవాణా వ్యవస్థలో పారదర్శకత కోసమే చెక్ పోస్టుల బంద్

-మొదటి పేజీ **తరువాయి:** చాలకంగా రికార్డ్ అవుతూ, హెడ్ ఆఫీస్‌కు అలర్ట్‌లు పంపే విధంగా సిస్టమ్ అమలు చేస్తున్నామన్నారు. అదే సమయంలో వాహనాలకు సంబంధించిన రికార్డులు, టాక్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ వంటి అంశాలను ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించే చర్యలు తీసుకున్నామని వివరించారు. గత 10 సంవత్సరాల్లో రవాణా శాఖలో అవినీతి మూలాల్లా ఏర్పడిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు పారదర్శక వ్యవస్థను తీసుకువస్తున్నామని తెలిపారు. బ్రోకర్ వ్యవస్థను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 63 కేంద్రాల్లో కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతోందని చెప్పారు. 112 మంది %ూవీఎ×% లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోలీస్, ఆర్టీసీతో పాటు ఇతర శాఖల్లో ఉన్న పాత వాహనాలను స్క్రాప్‌కి పంపించాలని ఆదేశించామని వివరించారు.

## రేవంత్‌రెడ్డి సగం పాలనతో ఆగమవుతున్న రైతులు

-మొదటి పేజీ **తరువాయి:** రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తామని ఎన్నికల ముందు గొప్పలు చెప్పి, అధికారంలోకి రాగానే రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరానికి కనీసం 25 నుంచి 30 ఎకరాల మక్కా పంట వస్తుందని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర సర్కారే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అడగంగా అడగంగా అరిగోస పెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడంతో దళారులకు తక్కువ దొరకే రైతులు ధాన్యాన్ని విక్రయించి ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క సిద్దిపేట మార్కెట్ యార్డులోనే 14 వేల క్వింటాళ్ల మక్క దళారుల పాలైందని అన్నారు. ఒక పంటకు బోనస్ ఇచ్చి మరొక పంటకు ఎగ్గొట్టారని, సగం మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ఆయన వెంట వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, నల్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల అరవింద్ రెడ్డి, నర్సింలు, రమేష్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలు..గోడలు కూలి ముగ్గురు మహిళలు మృతి

-మొదటి పేజీ **తరువాయి:** అందర్ముల్లిపల్లెంలో ఇంటి గోడ కూలి అశోత్తై (69), ఆమె కుమార్తె జయ (40) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరు వ్యవసాయ కూలీలు. పోస్టుమార్టం నిమిత్తం వీరి మృతదేహాలను పరంగిపెట్టై జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇటువంటిదే మరో ఘటన కళ్లకురిచ్చి సమీపంలోని కొంగరపాళయంలో ఇంటి గోడ కూలి వనమయిలి అనే ఓ 60 ఏళ్ల వృద్ధురాలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తమిళనాట కురుస్తున్న వర్షాలకు 24,149 మంది నిరాశ్రయులయ్యారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం 215 సహాయక శిబిరాలు, 106 కమ్యూనిటీ కిచెన్ సెంటర్లను ఏర్పాటు చేసింది.

## అయ్యప్ప సేవలో ద్రౌపది ముర్ము.. శబరిమలను దర్శించుకున్న తొలి రాష్ట్రపతి

-మొదటి పేజీ **తరువాయి:** కేరళ పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. ఇరుముడితో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆరు కాన్వాయ్‌లతో ద్రౌపది ముర్ము శబరిమలకు చేరుకున్నారు. రాష్ట్రపతి కోసం నిబంధనలు సడలించిన అధికారులు వాహనాల్లో శబరిమల చేరుకునేలా ఏర్పాట్లు చేశారు అంతకుముందు శబరిమలకు వెళ్తున్న క్రమంలో రాష్ట్రపతి పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు . అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు ఆమె హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ప్రమదం ప్రాంతంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో హెలికాప్టర్ ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా హెలిప్యాడ్ కుంగిపోయింది. హెలికాప్టర్ చక్రం హెలిప్యాడ్ కాంక్రీట్‌లో కూరుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను సరిచేశారు.

## ఉగాండాలో ఘోర రోడ్డు ప్రమాదం.. 63 మంది మృతి

-మొదటి పేజీ **తరువాయి:** ఉగాండాలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గులు రోడ్డుపై పలు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 63 మంది మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గులు హైవేపై ఓ బస్సు డ్రైవర్ లారీని ఓవర్‌టేక్ చేస్తూ.. ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. వెంటనే డ్రైవర్ బస్సును మరో వైపునకు తిప్పడడంతో పక్కన.. ఎదురుగా వస్తున్న రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో నియంత్రణ కోల్పోయిన పలు వాహనాలు వరుసగా ఢీకొట్టుకొని బోల్తా పడ్డాయి. మృతదేహాలను పోస్టుమార్టానికి, గాయపడిన క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని అధికారులు పేర్కొన్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ఓవర్ టేకింగ్ చేస్తుండమేనని.. వాహనదారులు రోడ్లపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి ప్రజలను కోరారు.

# ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనంపై సీఎం సమీక్ష

-మొదటి పేజీ **తరువాయి:** స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఈరోజే తెలంగాణ కేబినెట్ సమావేశం..!

-మొదటి పేజీ **తరువాయి:**
మరో పథకానికి శ్రీకారం....?
స్థానిక సంస్థల ఎన్నికలపై ఈరోజు జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది.పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా?,42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది.కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు, ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు.అయితే ఈరోజు జరిగే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది వేచి చూడాలి.

# బకాయిలు అడిగితే బ్లాక్ మెయిలా.. ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం

-మొదటి పేజీ **తరువాయి:** పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రుంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

# తెలంగాణ ఆవిర్భావంలో ప్రొ. కోదండరామ్ పాత్ర చరిత్రలో నిలిచిపోయేది

-మొదటి పేజీ **తరువాయి:** హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపకులు ప్రొ. కోదండరామ్ ను కలిసి.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరడమైందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. యువకుడైన నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసినట్టు ఆయన తెలిపారు. సీపీఐ, సీపీఎం, ఏంఐఎం పార్టీల మాదిరి టీజేఏసీ మద్దతు కూడా కోరామని ఆయన చెప్పారు. కేంద్రమంత్రి స్థాయిలో ఉండి బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థమవుతుందా? అని మహేష్ విమర్శించారు. కేంద్రమంత్రి స్థాయి వ్యక్తి నోటికొచ్చింది మాట్లాడటం విచారకరమని ధ్వజమెత్తారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్ రాజేసి లబ్ధి పొందాలనేదే బీజేపీ నేతల పన్నాగమని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మిత్ర పక్షాల విషయంలో, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పునరుద్ఘాటించారు.

# వేగం పెంచిన ఈడీ.. సృష్టి నమ్రతపై ప్రశ్నల వర్షం..

-మొదటి పేజీ **తరువాయి:** అలాగే ఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ నమ్రతపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ సోదాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతోపాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమ్రతా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఒక్కొక్కరి వద్ద రూ.20 నుంచి రూ.40లక్షల వరకూ డాక్టర్ నమ్రతా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ.50కోట్ల నగదు డాక్టర్ నమ్రతా సంపాదించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం నగదును హవాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్దఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను డాక్టర్ నమ్రత నుంచి ఈడీ అధికారులు రాబడుతున్నారు.

# రేపటి నుంచి పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

-మొదటి పేజీ **తరువాయి:** ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన కేసులు ఈ వారంలో ముగియనున్నాయి. భారత రాజ్యాంగ పదో అనుసూచి (ఫిరాయింపు నిరోధక చట్టం) ప్రకారం స్పీకర్ విచారణలు చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ ఫిరాయింపు ఆరోపణలు మొదలయ్యాయి. ఈ విషయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు స్పీకర్‌కు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 29, 2025 నుంచి విచారణలు ప్రారంభమై, అక్టోబర్ 1 వరకు మొదటి దశ పూర్తయింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వంటి నలుగురు ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ ముగిసింది. ఈ ఎమ్మెల్యేలు తమ తరపు న్యాయవాదులతో సహా స్పీకర్ ముందు హాజరై, తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, ఫిరాయింపు జరగలేదని తమ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్లైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాటికి సంబంధించిన ఆధారాలు, అఫిడవిట్లు, వీడియోలు సమర్పించారు.

# కరాటే వేణు - శైలజ దంపతుల పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న గన్నోజు గోవిందమ్మ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలో ప్రముఖ సామాజిక సేవకుడు కరాటే వేణు మరియు ఆయన సతీమణి శైలజ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై దంపతులకు తమ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గన్నోజు గోవిందమ్మ వేణు- శైలజ దంపతులకు పూలమాలతో ఆహ్వాన స్వాగతం అందుకున్నారు. అనంతరం ఆమె దంపతులతో కలిసి కేక్ కట్ చేయించి, వారికి శాలువాతో సన్మానం చేసి బొకే అందజేశారు. కార్యక్రమం అనంతరం ఆమె స్వయంగా లబ్ధిదారులకు, అతిథులకు మిఠాయిలు పంచిపెట్టడం విశేషం. ఈ సందర్భంగా గన్నోజు గోవిందమ్మ మాట్లాడుతూ – "కరాటే వేణు చాలా సాదాసీదా, మంచితనంతో నిండిన వ్యక్తి. ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారు. తనకైతే వేణు తమ్ముడు లాంటివాడు. అందుకే ఈ రోజు స్వయంగా వచ్చి ఆయన కుటుంబంతో కలిసి ఈ ఆనందోత్సవంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది," అని తెలిపారు. అలాగే ఆమె మాట్లాడుతూ, "శైలజ కూడా ఎంతో మృదుస్వభావం గల మహిళ. ఈ దంపతులు సమాజంలో స్ఫూర్తిదాయకమైన జంట. ఇలాంటి మంచి మనసున్న కుటుంబం ఎప్పటికీ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు కరాటే వేణు-శైలజ దంపతులను అభినందిస్తూ, వారి జీవితంలో మరెన్నో సంతోషభరిత సంవత్సరాలు రావాలని ఆకాంక్షించారు. వేడుక అనంతరం అందరికీ స్వీట్లు, పానీయాలు వడ్డించగా, వాతావరణం ఆనందభరితంగా మారింది. ఈ సందర్భంగా దంపతులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ,



"మన జీవితంలో ప్రతి సంతోషాన్ని పంచుకోవడమే నిజమైన ఆనందం. మా వేడుకలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు," అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గన్నోజు గోవిందమ్మ. తాటికొండ వేంకటాచారి తాడోజు వెంకటా చారి కన్నెక్కంటి అమరేంద్ర చారి వోలోజు రామాచారి జుజ్జూరు వెంకటేశ్వర్లు రాం బ్రమ్మం చారి కోటాచారి గద్దె విజయలక్ష్మి యలగంధుల ధనలక్ష్మిమహిళా సంఘ సభ్యులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వమే త్వరగా తేల్చి ఎన్నికలు నిర్వహించాలి

**-ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్**

కామారెడ్డి ,అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపీ ఐ యూ జిల్లా కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు నానబెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వం జీవోను తీసుకొచ్చి ఎన్నికలకు వెళ్లడం ఎంతవరకు సమంజసం అని అన్నారు అదేవిధంగా పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన బాధ్యత వహించి చర్చించిన తరువాత అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా కామారెడ్డి డిక్లేషన్ పైనే ఎన్నికలకు వెళ్తామనడం సరైన పద్ధతి కాదన్నారు ప్రభుత్వం మీద ఉన్నాకాని అక్కడ చేర్చకుండా నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణలో మాత్రం బీసీలకు సపోర్ట్ చేస్తూ బందులో పాల్గొనడం శోచనీయమని అన్నారు బీసీల పట్ల ద్వంద వైఖరి అవలంబిస్తూ మోసం చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో బీసీలను సమీకరించుకొని పెద్ద ఎత్తున ఆమెను కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులలు నరసింహులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు సి సి ఐలో పత్తి అమ్ముకునుటకు గాను స్లాట్ బుకింగ్ తప్పని సరి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

కామారెడ్డి, అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పత్తి రైతులు సీసీఐలో పత్తి అమ్ము,కునుటకు ముందుగా కాపాస్ కిసాన్ ఆప్ తమ సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలి. ముందుగా రైతు నమోదు చేసుకోని, తర్వాత స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. జిల్లాలోని మద్నూర్ లో గల జిన్నింగ్ మిల్లు కృష్ణా నాచురల్ ఫైబర్ జిన్నింగ్ మిల్లును ముందుగా సీసీఐవారు ఎల్1 లో ఎన్నుకొన్నారు. కావున ముందుగా ఈ జిన్నింగ్ మిల్లు మాత్రమే కనబడుతుంది. రైతులు స్లాట్ బుకింగ్ చేసి ఏ రోజు అనేది తేదీ పైన క్లిక్ చేస్తే ఆమోదం వస్తుంది. ఒక వేళ రైతులు చేసుకొని యెడల ఆ గ్రామం ఏఈఓ ల వద్దకు గానీ, మండల వ్యవసాయ అధికారుల వద్దకు లేదా కామారెడ్డి జిల్లాలోని ఏ ఎం సి ఎస్ వద్దకు వెళ్ళిన స్లాట్ బుకింగ్ చేసి ఇస్తారు. దీనికి స్మార్ట్ ఫోన్ ఉండాలి. స్మార్ట్ ఫోన్ లేని యెడల సంబంధిత అధికారులు వద్దకు వెళ్తే రైతులకు ఓటిపి వస్తుంది దానిని రైతులు అధికారులకు చెప్పిన యెడల వారు స్లాట్ బుకింగ్ చేస్తారు. రైతులకు మెసేజ్ రూపంలో ఆమోదం వస్తుంది. స్లాట్ బుకింగ్ లేకుండా సి సి ఐ లో అమ్ముకోవడానికి వీలు లేదు. కావున పత్తి రైతులు సీసీఐ లో అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకోండి. 8% మాత్రమే తేమ ఉండేవిధంగా మంచిగా అరబెట్టుకుని రూ.8110/- ధర పొందగలరని ఈ సందర్భంగా ఆశిష్ సంగ్వాన్, జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం : కేకేడీ

కూకట్‌పల్లి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతమాల కిషోర్ కుమార్ రెడ్డి (కేకేడీ) అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్ ను కేకేడీ సన్నిహితులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి బృహత్తర సంక్షేమ పథకాలతో సుస్థిరపాలన అందిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజల నుంచి విశేష ఆధరాభిమానాలు లభిస్తున్నాయని తెలిపారు. అబద్దాలతో కాలయాపన చేసిన బీఆర్ఎస్, మతతత్వ బీజేపీ పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గం ఓటర్లు ఉపఎన్నికలో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. యువకుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని కేకేడీ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# టి జి ఐ ఐ సి, నిమ్జ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

**-పి. ప్రావిణ్య, జిల్లా కలెక్టర్**

**-సంగారెడ్డి జహీరాబాద్ డివిజన్లో జరుగుతున్న భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష.**

సంగారెడ్డి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీజీఐఐసి ప్రాజెక్టులతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న (నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్) నిమ్జ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు . మంగళవారం కలెక్టరేట్లో సంగారెడ్డి ,జహీరాబాద్ డివిజన్లో జరుగుతున్న టీజీఐఐసి, నిమ్జ్ భూసేకరణ పనులపై ఆయా డివిజన్లో ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు, టిజిఐఐసి అధికారులు, నిమ్జ్ అధికారుల తో భూ సేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు. నిమ్జ్ ప్రాజెక్టు మొదటి దశ ఏర్పాటు కోసం టీజీఐఐసీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1501 ఎకరాల భూమి సేకరణ జరిపి నిమ్జ్ అధికారులకు అప్పగించినట్లు మిగిలిన భూమిని సైతం త్వరలో నిమ్జ్ కు అప్పగించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. టిజీ ఐఐసి ప్రగతి నివేదిక త్వరలో సమర్పించనున్నట్లు తెలిపారు. ఆలోపు భూసేకరణ పనులు వేగవంతం అయ్యేలా రెవెన్యూ,టిజిఐఐసి, నిమ్జ్ అధికారులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధుల అంశాన్ని టిజిఐఐసి ద్వారా తక్షణం చెల్లించేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూసేకరణకు నిధుల కొరత లేదని తెలిపారు. ఇప్పటివరకు టీజీఐఐసీ, నిమ్జ్ ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన రైతులకు ప్యాకేజీల ప్రకారం పరిహారం అందించినట్లు కలెక్టర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో నిమ్జ్ ప్రత్యేకాధికారి విశాలాక్షి , సంగారెడ్డి , జహీరాబాద్ ఆర్డీవోలు, టి జి ఐఐ సి ప్రతినిధులు, నిమ్జ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వచ్చే నెలలో రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలు

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక






వచ్చేనెల నవంబర్ లో రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 75 సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మండల విద్యాధికారి పిపి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన వేలాదిమంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. నవంబర్ నెలలో పాఠశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా వజ్రోత్సవాల పేరుతో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో పూర్తిస్థాయిలో పచ్చదనం పెంపొందించాలని జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆధునికరించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# జూబ్లీహిల్స్ లో బీజేపీకి విశేష ప్రజాదరణ : అల్లూరి

కూకట్‌పల్లి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)



భారతీయ జనతా పార్టీకి అన్నివర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని మేడ్చల్ జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి బుధవారం యాదగిరినగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ కరపత్రాల ద్వారా రామరాజు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వాడవాడల్లో ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి కరపత్రాలు అందజేసి పార్టీ అభ్యర్థి ఎల్.దీపక్ రెడ్డికి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని రామరాజు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ప్రజల ఆదరణను బట్టి మంచి మెజార్టీతో దీపక్ రెడ్డి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డి.నర్సింగ్ రావు, నర్సింహచారి, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ ఓబీసీ మోర్చా పట్టణ నాయకులకు సన్మానం



కామారెడ్డి ,అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షులుగా, ఓబీసీ సెక్రటరీగా పోతారాజు బస్వలింగం, ఉపాధ్యక్షులుగా వాడికరి రాజేందర్ రావు ఎన్నికైన సందర్భంగా వారికి బిజెపి కల్కి నగర్ శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. వారికి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతరాజు వెంకటేష్ పెరిక, గారు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నిట్టూ రఘుపతి, 195 బూత్ అధ్యక్షులు చంద్రమౌళి, నాయకులు అంబీర్ రాజేందర్, సతీష్, గోపాల్, 9వ వార్డు కల్కి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేకానందకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నవీన్

కూకట్‌పల్లి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):



నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారి మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానందను కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాజా నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, ప్రజల ఆదరాభిమానాలతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టిన వివేకానంద ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చేస్తున్నారని కితాబిచ్చారు. ఎమ్మెల్యే వివేకానంద ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నియోజకవర్గం ప్రజలకు సేవలు అందించాలని నవీన్ ఆకాంక్షించారు.

# కుమారునివివాహానికి సీఎం ను ఆహ్వానించిన సుభాష్ రెడ్డి



కామారెడ్డి ,అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కామారెడ్డి జిల్లా జనగామ కు చెందిన పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డికలిసి తన కుమారుని వివాహ ఆహ్వాన పత్రికను అంద జేశారు. సొంత నిధులతో బీబీపేట మండల కేంద్రంలో బాలుర హై స్కూల్ కు సొంత భవనాన్ని ప్లే స్టేట్ హంగులతో నిర్మించి పాఠశాలకు తల్లి తండ్రి పేరును పెట్టించిన సుభాష్ రెడ్డి అందరికీ సూపరి చితుడే సుభాష్ రెడ్డికి ఏకైక కుమారుడు అయినందున ప్రముఖులను శ్రేయోభిలాషులను ఆయన వివాహానికి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

# హనుమకొండ ఆలయ అభివృద్ధికి సహకరించాలని వినతి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 22

హనుమకొండలో కుడా ఛైర్మన్ వెంకటరామిరెడ్డిని 15వ డివిజన్ కట్ట మల్లన్న దేవాలయ కమిటీ సభ్యులు కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు. దేవాలయ ప్రహరీ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేయాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్, అధ్యక్షుడు సారయ్య, సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్



గొల్లపల్లి అక్టోబర్ 22తెలంగాణ పత్రిక

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏఎంసి చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు వరికి రూ.2389, మొక్కజొన్న కు రూ.2400 మద్దతు ధర లభిస్తుందని అన్నారు.కాబట్టి రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ప్యాక్స్ సీఈఓ సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, డైరెక్టర్లు కొక్కుల జలంధర్ అత్తెన శివయ్య, మాజీ సర్పంచులు అరవింద్ గౌడ్, ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ సమస్యలు పరిష్కరించాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి వినతి



సంగారెడ్డి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి మండలం పసల్వాది సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీవాసులు బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రధాన రహదారి నుంచి ఇళ్ల వరకు రోడ్డు, మరియు మురుగు కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. డబుల్ బెడ్ రూంలో ఉండాలంటే వర్షాకాలం అన్ని రోజులు నానా ఇబ్బందులు పడ్డామని అలాంటప్పుడు ఇప్పుడు పనులు చేయడానికి అనువుగా ఉంది కాబట్టి తమరు పట్టించుకోని మా యొక్క కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని జగ్గారెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. మురుగు కాలువలు లేకుండా రోడ్డు మార్గం లేకుండా మా యొక్క అవస్థలు చూస్తే అందరూ ఆశ్చర్యపోతారని వారు ఆయనకు విన్నవించారు. మా యొక్క మౌలిక వసతులు కల్పించాలని వారు కోరుతూ ఈ సమస్యలను పరిష్కరించాలని జగ్గారెడ్డికి కోరుకోవడం జరిగినది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత

మల్లాపూర్ అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)





మండల కేంద్రం సమీపంలోని మల్లాపూర్ మొగిలిపేట రహదారి సమీపానికి దగ్గర గల ప్రభుత్వ భూమి నుండి గత కొంతకాలంగా మొరము అక్రమ రవాణా చేస్తున్నారు. దీనిపై మంగళవారం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసిల్దార్ గుగ్గిళ్ళ రమేష్ గౌడ్ రెవెన్యూ సిబ్బంది రెండు జెసిబిలు, మొరము తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని మల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు.

## హనుమకొండ: కాకతీయ మెడికల్ కళాశాల లైబ్రరీకి పుస్తకాలు అందజేత



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 22 :

హనుమకొండకు చెందిన అశోకరావు సుమారు రూ.30 వేల విలువైన వైద్య పుస్తకాలను కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సంధ్య సమక్షంలో కాలేజీ లైబ్రరీకి అందజేశారు. ఒక పుస్తకం ఎంతో మంది విద్యార్థుల్లో జ్ఞానాన్ని నింపుతుందన్నారు. సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కత్తుల రమేష్ పాల్గొన్నారు.

## కార్తీక మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

-రుద్రేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 22





పరమశివుడి ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసోత్సవ వేడుకలు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వేయి స్తంభాల దేవాలయంలో జ్యోతి వెలిగించి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. అంతకముందు ఎమ్మెల్యే నాయిని దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం అనేది శైవ భక్తులకే కాదు, ప్రతి హిందువుకూ ఒక పవిత్రమైన కాలం. పరమశివుని ఆరాధనకు ఈ మాసం ఎంతో అనుకూలంగా ఉంటుంది. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తూ, శివాలయాలకు వచ్చి పూజలు చేయాలని కోరుతున్నాను. మన సంస్కృతిని, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి. ఈ కార్తీక మాసం అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యాన్ని తీసుకురావాలి అని ఆకాంక్షించారు. కార్తీక మాస పూజ కార్యక్రమాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్, ఆలయ కార్యనిర్వాహక అధికారి అనిల్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, నాయకులు కుమార్ యాదవ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## దీపావళి పండుగ సందర్భంగా మాదాపూర్ డివిజన్లో నిర్వహించిన సదర్ ఉత్సవానికి హాజరైన మారబోయిన రవి యాదవ్ గారు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక )





శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ లోని ఎర్రగుంట్ల మల్లేష్ యాదవ్, మరియు అనిల్ యాదవ్, ఎస్ కే వై టీం,ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ సదర్ సమ్మేళనం కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సదర్ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సదర్ లో డాన్స్ స్టెప్పులు వేసి నిర్వాహకులను మరింత ఉత్సాహపరిచిన మారబోయిన రవి యాదవ్, ఉత్సవాల్లో దున్నపోతులు చేసిన విన్యాసాలు అలరించాయి. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్, మాట్లాడుతూ. సదర్ పండుగ యాదవులచే ఘనంగా నిర్వహించబడే ఒక సాంస్కృతిక ఉత్సవమని, దీనిని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు. యాదవ సమాజం సదర్ పండుగను తమ పాడి పశువుల పట్ల భక్తి, వాటిపై ఆధారపడిన తమ జీవన విధానానికి ప్రతీకగా జరుపుకుంటారని వివరించారు. యాదవ సమాజానికి జీవనోపాధిగా ఉన్న పశువుల పట్ల వారి భక్తిని, గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయి నందన్ ముదిరాజ్, పవన్, వెంకట్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్, స్థానిక యాదవ సంఘ సభ్యులు, సదర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

## శేరిలింగంపల్లిలో ఘనంగా సదర్ ఉత్సవాలు..

-పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 22,( తెలంగాణ పత్రిక )



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి విలేజ్ హనుమాన్ మందిరం, లింగంపల్లి దర్గా, గంగారాం, రాయదుర్గం, మాదాపూర్ మరియు పలు సదర్ ఉత్సవాలల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఆయా సదర్ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సదర్ లో డాన్స్ స్టెప్పులు వేసి ఉత్సాహపరిచిన కార్పొరేటర్. ఉత్సవాల్లో దున్నపోతులు చేసిన విన్యాసాలు అలరించాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాట్లాడుతూ. సదర్ పండుగ యాదవులచే ఘనంగా నిర్వహించబడే ఒక సాంస్కృతిక ఉత్సవమని, దీనిని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు. యాదవ సమాజం సదర్ పండుగను తమ పాడి పశువుల పట్ల భక్తి, వాటిపై ఆధారపడిన తమ జీవన విధానానికి ప్రతీకగా జరుపుకుంటారని వివరించారు. యాదవ సమాజానికి జీవనోపాధిగా ఉన్న పశువుల పట్ల వారి భక్తిని, గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, (ఎస్ ఎల్ వీ డీ సీ) ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సాయి, కిరణ్ యాదవ్, సైదులు యాదవ్, సాయి, మల్లేష్ యాదవ్, ఆయా సదర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి -పి. విద్యా చరణ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక



స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పటాన్చెరులో ఈరోజు సైబర్ నేరాలపై అవగాహన మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పటాన్చెరు సబ్ఇన్స్పెక్టర్ శ్రీ పి. విద్యా చరణ్ రెడ్డి మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు విస్తృతంగా జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, బ్యాంక్ వివరాలు అడిగే ఫోన్ కాల్స్ లేదా లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి వెంటనే ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. అలాగే, యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి చెడు అలవాట్లను దూరం పెట్టి సువ్యవస్థితమైన భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం ఎక్కడైనా గమనించినా, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా. వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలీసు శాఖ సూచనలను పాటించి సైబర్ భద్రతపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు చెందిన సాయి సాయికిరణ్, వికాస్ గౌడ్తో పాటు సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

-సిపిఎం పార్టీ ఏన్కూర్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22:



అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈరోజు సిపిఎం సిపిఎం బృందం సర్వే నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బానోత్ బాలాజీ పాల్గొని మాట్లాడారు ఈ సంవత్సరం కురిసినటువంటి అధిక వర్షాలకు ఏన్కూరు మండలంలోని పలు గ్రామాలలో పత్తి పంట పూర్తిగా దెబ్బతినిపోయిందని ఆయన అన్నారు ఖమ్మం జిల్లాలో ఏన్కూరు మండలంలో మిర్చి అధికంగా పండుతుందని ఈ వర్షాలకు మిర్చి పంట కూడా పూర్తిగా దెబ్బతిని పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులు పెరిగిన మందు కట్ల ధరలతో అల్లాడిపోతుంటే దానికి తోడు ప్రకృతి వైపరీత్యాలతో కూడా రైతు దివాళి తీసిపోతున్నాడని వాటికి తోడు ఈరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రైతుల పట్ల నిమ్మకనిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం ఆలోచించి పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు ఎద్దేడిసిన వ్యవసాయం రైతు ఏడ్చిన ప్రభుత్వాలు చరిత్రలో ముందుకు పోలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు రైతు సంఘం మండల అధ్యక్షులు గుండా సత్యనారాయణ రెడ్డి పార్టీ మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు భూక్య లక్ష్మ ఇటుకలలేని గంగరాజు ఎట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ లో జిన్నింగ్ మిల్లు ఓపెనింగ్..

-హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్..

తల్లాడ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైరా పరిధిలో ని స్టాపిల్ రిచ్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ నందు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి భాయ్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పత్తికి క్వింటాకు మద్దతు ధర 8,110 రూపాయలు ఇస్తుంది అని మరియు పత్తి శాతం 8%, 12%



ఉండాలి అని రైతు సోదరులకు తెలియజేసారు... రైతులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండ వారికీ పూర్తి అవగాహన కల్పించి కొనుగోలు కార్యక్రమం చేపట్టాలి అని తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, వైరా చైర్మన్ బోళ్ల



గంగారావు, వైస్ చైర్మన్ కాపా సుధాకర్, డైరెక్టర్ లు, JD శ్రీనివాస్, DMO అలీమ్, సీసీఐ డిపార్ట్మెంట్, పవన్ కళ్యాణ్, మార్కెటింగ్ సిబ్బంది, రైతు సోదరులు,తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక

పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం, అమీన్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ముగ్గురు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాధారణ ప్రజల వైద్య, ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం కాంగ్రెస్ పార్టీకి ప్రజల పట్ల ఉన్న మమకారాన్ని ప్రతిబింబిస్తోందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు



శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ు "ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవేసి, అవసరమైన సహాయాన్ని అందించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాం. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుంది" అన్నారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ "కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో అమీన్పూర్ ప్రాంతంలో పార్టీ బలంగా ఎదుగుతోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే రవీందర్, రమేష్ యాదవ్, దీపక్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, చుక్క రెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకట్, రామ్‌చెందర్ రెడ్డి, మల్లరావ్, శ్రీకాంత్ రెడ్డి, మస్తాన్ నాయుడు, రాము, శ్రీనివాస్, నరేష్, కృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాలో శివసత్తులు చలో ఖమ్మం

-సమ్మక్క సారక్క గద్దెల బహుజన పూజారులు శివసత్తుల సేవాసమితి....

-రాష్ట్ర కో కన్వీనర్ కొత్తపెల్లి సరిత ఆధ్వర్యంలోఈ నెల 23న కమిటీ సమావేశం..

-జిల్లాలోని శివశక్తులందరికీ ప్రత్యేక ఆహ్వానం..

( తెలంగాణ పత్రిక అక్టోబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా జిల్లా,పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, కాకరవాయి గ్రామం, సమ్మక్క సారక్కల గద్దెల వద్ద బహుజన పూజారుల శివశత్తుల సేవాసమితి రాష్ట్ర కమిటీ సమావేశం ఈనెల 23 గురువారం రోజున రాష్ట్ర



కోకన్వీనర్ కొత్తపల్లి సరిత ఆధ్వర్యంలో నిర్వహించబడును ఈ రాష్ట్ర కమిటీ సమావేశం బహుజన పూజారుల శివసత్తుల, సమస్యలు, ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు మరియు, రాష్ట్ర నూతన కమిటీ భవిష్యత్ కార్యాచరణ ఉద్దేశించి నిర్వహించబడుతుంది కావున తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, మూలాలు అయినా శివసత్తులు బహుజన పూజారులు, సాధు సంతులు ,అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము .ఇట్టి పిలుపు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బహుజన పూజారుల శివశక్తుల సేవా సమితి, బాబురావు మహారాజ్ పిలుపుమేరకు, ప్రతి ఒక్క శివశక్తి బండారి బలగంలో పుట్టిన ప్రతి ఒక్క శివశక్తి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయవలసిందిగా కొత్తపల్లి సరిత మాత శివశక్తి కోరినారు.

# దీపాల వెలుగులతో జిగేలుమన్న పల్లెలు..

-టపాసులుతో దద్దరిల్లిన గ్రామాలు..

-భక్తిశ్రద్ధలతో కేదరీశ్వర వ్రతాన్ని నోముకున్న భక్తులు...

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 22 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని 26 గ్రామాలలో దీపావళి వేడుకలు సోమవారం, మంగళవారం కన్నుల పండుగగా జరిగాయి. సోమవారం ధనలక్ష్మి పూజ జరుపుకుని, మంగళవారం కేదారేశ్వర వ్రతాన్ని, లక్ష్మీదేవి నోమును హిందువులు కుటుంబ సమేతంగా సంతోష సంబరాలతో జరుపుకున్నారు. దీపావళి పర్వదినాన్ని ప్రతి ఇంటిలో దీపాలను వెలిగిస్తూ, విద్యుత్ దీపాలతో ఇళ్లను అలంకరిస్తూ, అద్భుతమైన సుందర దృశ్యాలతో ఇండ్లు చంద్ర మండలాన్ని తలపించాయి. హిందూ భక్తులు





ఉదయాన్నే స్నానమాచరించి, పూజా సామాగ్రి సేకరించి, గుమ్మాలకు మామిడి తోరణాలను, బంతిపూల దండలను అలంకరించారు. సాయంత్రం సమయాన అనాదిగా ఆచారంగా వస్తున్న లక్ష్మీదేవి నోమును నోము కొని, టెంకాయలు కొట్టి,తీర్థాన్ని స్వీకరించి ఉపవాస దీక్షను విరమించారు. అనంతరం బెల్లం అన్నాన్ని నైవేద్యంగా అమ్మవారికి సమర్పించి, నైవేద్యాన్ని ప్రసాదంగా కుటుంబ సభ్యులు స్వీకరించారు. అనంతరం చిన్న పెద్ద కుటుంబ సమేతంగా టపాసులు పేలుస్తూ ఆనందంగా గడిపారు. బుధవారం ఉదయం స్నానమాచరించి, లక్ష్మీదేవిని ఎత్తుకొని, కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి కంకణాలను ధరించారు. దీపావళి నోముతో వృత్తిరీత్యా ఎక్కడెక్కడో ఉన్న కుటుంబ సభ్యులు కలుసుకోవడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. సాయంత్రం సంతోష సంబరాలతో కుటుంబ సమేతంగా ఆనందంగా విందు భోజనాలతో సంబరంగా గడిపారు.

# అనుమతులు లేని పేలుళ్ల భయబ్రాంతులకు గురవుతున్న ఇస్లావత్ తండా ప్రజలు







( తెలంగాణ పత్రిక అక్టోబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అనుమతులు లేకుండా చేపడుతున్న పేలుళ్లకు స్థానికులు భయాందోళన కు గురి అవుతున్నారు. ఇళ్ల మధ్యలో చేపడుతున్న పేలుళ్లు చుట్టుపక్కల ప్రజలకు రాత్రి నిద్ర పట్టకుండా చేస్తున్నాయి. తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండా మధ్య లో ఉన్న గుట్టను ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా చేపడుతున్న బ్లాస్టింగ్ దగ్గర్లో ఉన్న ఇల్లు పెద్ద పెద్ద బండలో ఎగిరి పడటంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.. సాధారణంగా పేలుళ్లు చేపట్టాలంటే మైనింగ్ శాఖతోపాటు, స్థానిక పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకోవాలి. ఎన్ని జిలెటిన్ స్టిక్స్ తీసుకొచ్చారు? ప్రతిరోజు ఎన్ని వాడుతున్నారు? మిగిలినవి ఎన్ని నిల్వ ఉన్నాయి? తదితర వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్లు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి. రాళ్లు గుట్టలకు రంధ్రాలు చేసి వాటిలో ఎన్ని జిల్లా స్టిక్స్ ఉంచి పేలుళ్లు చేపట్టడానికి సాంకేతిక సిబ్బంది ఉండాలి ఈ నిబంధనలు లేవు ఇక్కడ పాటించడం లేదు. ఈ విషయంపై రెవెన్యూ శాఖ వారిని సమాచారం ఇవ్వగా ఆర్ ఐ లక్ష్మన్ తన సిబందితో వెళ్లి బ్లాస్టింగ్ కు వాడిన వాహనాలను సీజ్ చేసి గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధీనంలో ఉంచారు పర్మిషన్ లేకుండా ఇటువంటి బ్లాస్టింగ్ ల కు పాల్పడితే ఎంతటి వారైనా శిక్ష అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు.

# పరామర్శించిన బలరాం జాదవ్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 22 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన ప్రజా కవి గంగారాం కుర్మె మంగళవారం రోజునా చనిపోయారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకులు సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ మరుసటి రోజునా అనగా బుధవారం రోజు వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

# కార్తీక మాసంలో ప్రత్యేక టి జి ఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు




ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22:

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కొత్తగూడెం విభాగం ప్రత్యేక సర్వీసులను ప్రకటించింది. కొత్తగూడెం, పాల్వంచల నుండి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట ఈ పంచారామాలకు సూపర్ లగ్జరీ బస్సు, నడపబడుతుంది. ఈనెల 26న రాత్రి 9 గంటలకు కొత్తగూడెం నుండి బస్సు బయలుదేరుతుంది. అదేవిధంగా అన్నవరం కు డీలక్స్ సర్వీస్ కూడా రాత్రి 9 గంటలకు నడపబడుతుంది. పంచారామాలకు టికెట్ ధర పెద్దలకు..రూ.2050/- పిల్లలకు..రూ.1050/-... అన్నవరం కు పెద్దలకు.. రూ.730/- పిల్లలకు రూ..420/-నిర్ణయించడం జరిగిందని కొత్తగూడెం డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. పూర్తి సమాచారం కోసం 90103 74644 నెంబర్ ను సంప్రదించగలరు అని తెలిపారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ను సన్మానించి

-శుభాకాంక్షలు తెలియజేసిన లకావత్ గిరిబాబు




ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22:

ఏన్కూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ దీరావత్ సందీప్ కు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూక్యా ధర్మ నాయక్, షేక్ బాజీ, రచ్చబండ వీరభద్రం, భూక్యా వినోద్, షేక్ యుకుబ్ పాషా, భూక్యా శంకర్, భూక్యా మాజిలాల్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు

– పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ టౌన్,అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో బుధవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్‌లోని పోలీసు అధికారులు సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి పని ప్రదేశంలో లింగ వివక్ష అనే అంశంపై, ఎస్సై, ఆపై స్థాయి అధికారులకు నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్‌కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు మరియు విభాగాల నుండి మొత్తం 117 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# పేదల బతుకులతో ఆటలాడు తున్న సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం

**-బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వైఎస్ఆర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక

మేడ్చల్ నియోజకవర్గం ఎదులాబాద్ గ్రామంలో టర్పాలిన్ షిట్ల కింద గుడిసెలో జీవనాన్ని సాగిస్తున్న పెంటయ్య అనే రోజువారీ కూలి గుడిసెను సందర్శించిన ఈ సందర్భంగా ఆయన అధికారులు అధికార పార్టీపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు భార్య కూలి పని కళాశాల విద్యను చదువుతున్న ఇద్దరు పిల్లలతో చిన్న పూరి గుడిసెలో బతుకీడుస్తున్న కుటుంబ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది గత



భారాస నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో సొంత ఇంటి కొరకు అప్లికేషన్ల మీద అప్లికేషన్లు పెట్టినా నాయకులు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం శూన్య0 ముఖ్యమంత్రుల చుట్టూ పైరవీల కొరకు తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులు ఇటువంటి పేద కుటుంబ దుర్భర పరిస్థితిని చూసి సిగ్గు తెచ్చుకోవాలి ప్రజా ధనంతో జీతాలు తీసుకుంటున్న అధికారులు కనీస ఇంగితం మరిచి పేద కుటుంబాలకు న్యాయం చేయకపోవడం అన్యాయం ఇప్పటికైన కళ్ళు తెరిచి పెంటయ్య కుటుంబానికి సొంత ఇల్లు మంజూరు చేయాలి ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాజేష్ మురళి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సోయ రైతులకు అండగా ఉంటాం

**-రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 22:-

బోథ్,ఇచ్చోడ , ఆదిలాబాద్ మార్కెట్ యార్డులలో సోయా ధాన్యాన్ని ఆరబెడుతున్నారని త్వరగా కొనుగోలు చేయాలని, వర్షం ద్వారా రంగు



మారిన, నానిపోయిన ధాన్యాన్ని, అధిక మొత్తంలో దిగుబడి ఉండడం వల్ల ఒక ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని రైతుల కోరడంతో అదిలాబాద్ జిల్లా కలెక్టర్, మార్క్ ఫేడ్ డిఎం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి సమాచారం అందించి త్వరలో సోయాబీన్ కొనుగోలు చేయాలని కోరారు రెండు మూడు రోజుల్లో సోయాబీన్ పూర్తిస్థాయి కొనుగోలు షెడ్యూలు విడుదల చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి కార్యాలయం తెలిపింది.

# తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి

**-మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి జీవో నెంబర్ 51 ని సవరించాలి**

**-సీఐటీయూ డిమాండ్:**

**-సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 22 :-

ఇచ్చోడ మండల కేంద్రం వాల్ పోస్టర్ల ఆవిష్కరణ ఈ నెల 2025 అక్టోబర్ 24, 25 న మహబూబాద్ జిల్లా లో జరిగే గ్రామపంచాయతీ ఎంప్లాయిస్-వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న తెలిపారు. బుధవారం రోజునా ఇచ్చోడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ను వారు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... కాంగ్రెస్



పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి అన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు మరియు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు . జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని వారు అన్నారు. చాలామంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఆరోగ్యానికి గురై చనిపోతున్నారని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలన్నారు. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 20,000 చెల్లించాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు అనుబంధ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహాసభల విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ హార్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఇచ్చోడ మండల అధ్యక్ష,కార్యదర్శి సుంచు రవి, అంజయ్య మండల ఉపాధ్యక్షులు దుబ్బాక రామక్క ఆశన్న నాయకులు మమ్మద్, లక్ష్మణ్ , సాయ్రావు, సూర్య వంశీ,మచ్చ నారాయణ,అదేళ్ల,చిన్నక్క,గంగమ్మ ఎల్లమ్మ రాజేశ్వర్,గంగాధర్ తథితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం








**-పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

సంగారెడ్డి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా పోలీస్, IMA, NMJ cancer institute - hyd సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని PSR గార్డెన్ లో జిల్లా పోలీసు కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన comprehensive health camp ను రాష్ట్ర వైద్య, అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి మాట్లాడారు . పోలీసులను వారి కుటుంబాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు . ప్రభుత్వం సమాజ భాద్యత తో ప్రజల ఆరోగ్యం , విద్య , వైద్యం కు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . పోలీసు కుటుంబాల కోసం comprehensive health camp ను నిర్వహించటం చక్కని ఆలోచన అన్నారు . 13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్ లు ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాల వరకు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు .సామాన్యుడికి భారం కాకుండా అందరికీ అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రతి రోజు డయాలసిస్ రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు . రాష్ట్రంలో 160 డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయన్నారు . ప్రతి 30 కిలోమీటర్ ల పరిధి లో డయాలసిస్ సెంటర్ ల ఏర్పాటు కు మరో 80 కేంద్రాలను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వెల్లడించారు . త్వరలో 80 ట్రామా సెంటర్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు . హై వే లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి గోల్డెన్ అవర్ ను దృష్టిలో ఉట్టుకొని అక్కడ ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు . ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేసి కీమో థెరపీ అందిస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో మెడికల్ కాలేజీ , 500 beded ప్రభుత్వ ఆసుపత్రి , అందోల్ లో నర్సింగ్ కాలేజీ , సంగారెడ్డి లో పారామెడికల్ కాలేజీ , క్రిటికల్ కేర్ బ్లాక్ , 5 న్యూ PHC లను , 3 new PHC బిల్డింగ్ లను ప్రారంభించామన్నారు . జిల్లాలో వాట్పల్లి లో CHC , తెల్లాపూర్ లో UPHC లను ఏర్పాటు చేశామన్నారు . పఠాన్ చెరువు , నారాయణ ఖేడ్ ఏరియా ఆసుపత్రులలో , cHC సదాశివపేట లో డయాలిసిస్ సెంటర్స్ లను ఏర్పాటు చేశామన్నారు . వీటితో పాటు మరో 3 సబ్ హెల్త్ సెంటర్స్ లను మంజూరు చేశామన్నారు . ఈ సందర్భంగా హెల్త్ క్యాంపు లో ఏర్పాటు చేసిన అన్ని విభాగాలను పరిశీలించారు . కియోస్క్ ద్వారా మంత్రి%BP చెక్ చేసుకున్నారు . ఈ కార్యక్రమం లో TGIIC చేర్మన్ నిర్మల జగ్గారెడ్డి,కలెక్టర్,పి ప్రావీణ్య,ఎస్పీ పరితోష్ పంకజ్., ప్రముఖ వైద్యులు డా కిరణ్ కుమార్ , IMA జిల్లా అధ్యక్షులు డా రాజు గౌడ్ , సెక్రటరీ డా ఆనంద్ , డా శ్రీధర్ , డా శ్రీహరి లు , జిల్లా పోలీస్ అధికారులు , వారి కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు .

# జాతీయ స్థాయి కబడ్డీకి వేముల తన్వి ఎంపిక

**- విద్యార్థినికి ఘన సన్మానం**




రాయికల్ అక్టోబర్ 22(తెలంగాణ ప్రతిక):

ఈ నెల 16న సంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో జగిత్యాల జిల్లా, రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో మోడల్ స్కూల్ విద్యార్థిని వేముల తన్వి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఆమె జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుందనీ ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు వి. కిషోర్ కుమార్ తెలిపారు. విద్యార్థిని వేముల తన్వి ని, వ్యాయామ ఉపాధ్యాయుని, ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ కుమార్ ని గ్రామ పెద్దలు,ఉపాధ్యాయుల బృందం అభినందించి సన్మానం చేశారు.వేముల తన్వి విజయంతో పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి



రాయికల్ అక్టోబర్ 22(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనుమల్ల మల్లేశ్వర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి జీవన్ రెడ్డి బుధవారం పరామర్శించారు.మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు బాపురపు నర్సయ్య,కొయ్యేడి మహిపాల్,వాసం దిలీప్,దాసరి గంగాధర్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,షంషీర్,మున్ను,గోపాల్,నరేష్,రాకేష్ నాయక్,ఆనందం,సాయి, నర్సయ్య, రమేష్, ఇంతియాజ్, నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం లో పౌష్టికాహారం అందించాలి

**-సూపర్వైజర్ లత**



వాంకిడి,అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లెండి గూడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ లత సందర్శించారు. తనిఖీ సందర్భంగా చిన్నారుల బరువు, ఎత్తును పరీక్షించారు. గ్రామంలోని గర్భిణీలకు, బాలింతలకు పలు ఆరోగ్య, పోషణ సంబంధిత అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో నమోదు రిజిస్టర్ లో సక్రమంగా నింపాలని సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహ రించాలంటు టీచర్ భాగ్యకు సూచనలు ఇచ్చారు. కేంద్ర పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు.ఆహారంలో గుణనిర్ధారణ పాటించాలన్నారు.సకాలంలో వైద్యం, పోషణ సేవలు అందించాలని చెప్పారు. వారికి అవసరమైన సేవల గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# కొమురం భీం జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 22 :-

ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం జయంతి సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం రోజు పార్టీ నాయకులు భూక్య జాన్సన్ నాయక్, గేల్లు శ్రీనివాస్ లతో కలిసి కొమురం భీం



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# దీపావళిని తలపించిన కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 22 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ ముద్దుబిడ్డ , అతిథి డెవలపర్స్ అధినేత, కాంగ్రెస్ యువ నాయకులు కోమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం సాయంత్రం తన స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానుల సమక్షంలో వైభవంగా జరిగాయి. కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.కొమ్మిడి రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతర వేన సతీష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే వీణవంక మండల కేంద్రంలో కోమ్మిడి రాకేష్ రెడ్డి వీరాభిమాని నయీమ్ పాషా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. జన్మదిన వేడుకలలో పాల్గొన్న అభిమానులు మాట్లాడుతూ.. నర్సింగాపూర్



ముద్దుబిడ్డ, ఆపదలో ఆప్తుడు, అనాధల ఆశాజ్యోతి, పేద బడుగు బలహీన వర్గాల ఆపద్బాంధవుడు, అన్నా అంటే నిన్ను ఉన్న అనే నాయకుడు, ముక్కు సూటి, నికార్సైన ప్రజా నాయకుడు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ యువ నాయకుడుగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, ప్రతిక్షణం ప్రజల కోసం అనే నినాదంతో ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టిన, రాకేష్ రెడ్డి ఎలాంటి జన్మదిన



వేడుకలను జరుపుకోవాలని, వీణవంక మండలానికి యూత్ ఐకాన్ గా మారాలని, రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టి, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ మండల నాయకులు, రాకేష్ రెడ్డి యువ సైన్యం నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బేతిగల్ టు కరీంనగర్ నూతన బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్..

-ఆర్టీసీ బస్సు రాకతో నెరవేరిన గ్రామస్తుల 30 ఏళ్ళ కల..

-గ్రామాల అనుసంధానికి కాంగ్రెస్ పార్టీ మరింత కృషి.

-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

-ఘన స్వాగతం పలికిన బేతిగల్ గ్రామస్థులు.

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 22( తెలంగాణ పత్రిక).

నూతన బస్సు సౌకర్యం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు,ముఖ్యంగా స్కూల్స్,కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు హుజురాబాద్ డిపో పరిధిలో జమ్మికుంట నుండి వయా బేతిగల్,కేశవపట్నం మీదుగా కరీంనగర్ వరకు నూతన బస్ సర్వీసును గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు. 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్ సర్వీసు ప్రణవ్ ప్రారంభించడానికి రావడంతో గ్రామస్థులు బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ...బస్ కోసం బేతిగల్ గ్రామ ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ ఈ రోజు నిజమయ్యిందని,ప్రతీ రోజు రెండుసార్లు సర్వీసు నడుస్తుందని దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్వయంగా బస్ టికెట్ తీసుకొని



కొంతదూరం ప్రయాణించారు.జమ్మికుంట నుండి కరీంనగర్ వయా బెతిగల్ మీదుగా వెళ్ళే ఈ కొత్త బస్సు వారి ప్రయాణ సమయాన్ని తగ్గించి,భద్రతను పెంచుతుందని,మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.ఏళ్లుగా ఈ రూట్ లో బస్ సౌకర్యం కల్పించాలని ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం లభించడం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ ఒక్కక్కటి పూర్తి చేస్తామని తెలిపారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**

వీణవంక మండల పరిధిలోని బేతీగల్,వల్భాపూర్



గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్..బేతిగల్ గ్రామంలో 4,వల్భాపూర్ గ్రామంలో 3 చెక్కులను 3,15,000/- రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసిన అనంతరం వెంటనే చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు..

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డిని పరమర్శించిన ప్రణవ్..**

కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా, బుధవారం వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ గ్రామంలో వారి నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తప్పవు

- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

-మావల పోలీస్ స్టేషన్ కేసు ఘటనలో వ్యక్తుల మొబైల్ ఫోన్ల లో ఎలాంటి అస్లీల, అభ్యంతరకర ఫోటోలు లేవు.

-మొబైల్ ఫోన్లలో మహిళల న్యూడ్ ఫోటోలు ఉన్నాయంటూ అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తప్పవు.

-అసత్య ప్రచారాలు సోషల్ మీడియా లో మరియు వాట్సప్ నందు చేసిన వారిపై, అడ్మిన్లపై చర్యలు .

-బాధితులు ఎవరైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు.

అక్టోబర్ 22( తెలంగాణ పత్రిక):

రెండు రోజుల క్రితం మావల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసులో ఎవరైనా దుష్ప్రచారాలు చేసిన మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.



వ్యక్తుల మొబైల్ ఫోన్లలో ఎలాంటి మహిళల అస్లీల ఫోటోలు ఉన్నాయంటూ సోషల్ మీడియా నందు లేదా వాట్సాప్ ల నందు దుష్ప్రచారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. మహిళలు లేదా బాధితులు ఎవరి కారణంగానైనా బాధింపబడినట్లైతే నిర్భయంగా జిల్లా పోలీసులు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని ఫిర్యాదులు చేయవచ్చని వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. మహిళల న్యూడ్ ఫోటోలు మొబైల్ ఫోన్లో ఉన్నాయని విషయం అవాస్తవం, వాటిని పూర్తిగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఎవరి చేత అయిన సోషల్ మీడియా లో గానీ, నేరుగా గానీ బాధింపబడినట్లైతే, వేధింపులకు గురైనట్లయితే, బ్లాక్ మెయిల్ కి గురైనట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించాలని, నేరస్థలను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ విషయంపై వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరైనా ధర్నాలకు ఎలాంటి నిరసన కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే కృష్ణారావును ఆశ్రయించిన యుఎల్సీ ప్లాట్ల ఓనర్లు

కూకట్‌పల్లి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)

కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ పరిధి గోపాల్ నగర్ యుఎల్సీ ప్లాట్స్ యజమానులు తమకు న్యాయం చేయాలని కోరుతూ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు యుఎల్సీ ప్లాట్స్ ఓనర్లు మాట్లాడుతూ, గోపాల్ నగర్ కాలనీ పరిధిలో సుమారు పది ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యుఎల్ సీ) కింద డిక్లేర్ చేసి అందులోని ప్లాట్లను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ నిర్మాణాలను అడ్డుకోగా ఇరవై ఏళ్లుగా కోర్ట్ కేసుల తరువాత హైకోర్టు వారు ప్రభుత్వ యుఎల్ సి నోటిఫికేషన్ ఉత్తర్వులను రద్దు చేసి ప్లాట్ యజమానులకు అనుకూలంగా ఉత్తర్వులను జారీ చేసిందని తెలిపారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి అనుమతులు రాకపోగా కనీసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పునరుద్ధరించ లేదని చెప్పారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పొలిటికల్ లీడర్లు, కొంతమంది దళారులు ప్లాట్ల యజమానులను ప్రలోభపెడుతూ గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ పేరుతో యుఎల్ సి సంబంధిత సమస్యలను తామే పరిష్కరిస్తామని తమకు డెవలప్మెంట్ అగ్రిమెంట్లు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి



ఇప్పటికే కొందరి వద్ద అగ్రిమెంట్లు చేసుకున్నారని తెలిపారు. తక్కువ పర్సంటేజ్ ఇస్తూ ప్రభుత్వపరంగా ఉన్న సమస్యలను చూసుకుంటామంటూ నమ్మిస్తూ అగ్రిమెంట్లు చేసుకుంటున్నారని వివరించారు. ఇరవై ఏళ్ల సుధీర్ఘ పోరాటం తరువాత మళ్లీ మా ఇళ్ల స్థలాలను వేరే వ్యక్తులకు అప్పగించడం ఇష్టం లేక స్థలంలో మేమే ఇళ్లను నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కృష్ణారావు సహకారాన్ని కోరుకుంటున్నామని చెప్పారు. ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వ పరంగా సమస్యలు లేకుండా చూసి ఇంటి నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ల పరంగా సమస్యలు లేకుండా చూడాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ ఓనర్లు మురళి, వెంకటరెడ్డి, రవివర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేశ్, అసోసియేషన్ సభ్యులు ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతు ఆవేదన వ్యక్తం..

తల్లాడ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22



తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంట దెబ్బతినడం జరిగింది అకాల వర్షాలకు పత్తి దెబ్బ తినడం జరిగింది కాపు దశలో అధిక మోతాదులో వర్షాలు కురవడం వల్ల పూత రాలడం కాయలు కుళ్ళిపోవడం పగిలిన పత్తి కాయలోని విత్తనాలు మొలకెత్తడం వంటివి జరిగి ఒక ఎకరానికి 12 నుంచి 15 క్వింటాల రావలసిన పత్తి కేవలం మూడు నుంచి నాలుగు క్వింటాల దిగుబడి రావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు కనీస పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం పత్తి రైతుపై కరుణ చూపించి పత్తి రైతుకు తగు న్యాయం చేయాలని గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు జరిపించాలని మండలంలోని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మండలంలో ముగిసిన దండారి ఉత్సవాలు




వాంకిడి,అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని గిరిజన గ్రామాల్లో దండారి-గుస్సాడీ ఉత్సవాలు నేటితో ముగిశాయి. వారం రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాల్లో గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోలు, పెప్రే, తుడుం, తబలాలతో ఊరేగింపులు గ్రామాలు మార్మోగించాయి. యువకులు గుస్సాడీ వేషధారణలో భోగి పూజల వరకు ఉపవాసాలు పాటించారు. మహిళలు, పురుషులు సంప్రదాయ దండారి నృత్యాల్లో పాల్గొన్నారు. దేవాలయాల వద్ద సామూహిక వంటలు, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. దీపావళి అనంతరం మూడు రోజులపాటు ఈ వేడుకలు జరగడం విశేషం. వివిధ గ్రామాల నుంచి వచ్చిన బంధువులు మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజనులు తమ భక్తి, భాండవ్యాన్ని ఉత్సాహంగా వ్యక్తం చేశారు.

# అంబారిపేట ప్రభుత్వ హాస్పిటల్ నిర్లక్ష్యం

-అందుబాటులో లేని డాక్టర్లు, సిబ్బంది

-ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి లో ఉన్న ప్రజలు



వెల్గటూర్ అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)

ఉమ్మడి వెల్గటూర్ మండల్ అంబరిపేట్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న మందులు కూడ ఇవ్వని పరిస్థితిలో హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు. అక్కడ ఉన్న సిబ్బంది ఒక్కరేమో 12గంటలకు లంచి టైమ్ ఉంది. తరువాత 2 గంటలకు దాక ఆగమని చెప్తున్నారు. ఇక్కడ పెషేంట్ పరిస్థితి చాలా సీరియస్ గా ఉంది అని వేడుకున్న పట్టించుకునే వారు లేరు. కనీసం మందులు ఇవ్వమన్నా ఇచ్చే వారు ఈరోజు రాలేదు అంటున్నారు. కావాలంటే రేపు వచ్చి మందులు తీసుకోండి అంటున్నారు.ఇలాంటి పరిస్థితి ఎవరికీ రావద్దని బాధితులు అంటున్నారు.డాక్టర్లు కానీ, హాస్పిటల్ కి సంబందించిన సిబ్బంది కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు.దీనిపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

➜ నా పేరు సాయి మా తమ్ముడు ఆంజనేయులు గత 2 నెలల క్రితం డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. కరీంనగర్ లోని ఒక హాస్పిటల్ ట్రీట్మెంట్ తీసుకొని మా స్వగ్రామం అంబారి పేటకు వచ్చాము. మాకు గవర్నమెంట్ హాస్పిటల్ లో అందుబాటులో ఉందాని వచ్చాము కానీ హాస్పిటల్ సిబ్బంది గాని డాక్టర్ గాని పట్టించుకోవడం లేదు.



# పశువులకు గాలికుంటు నివారణ టీకాల తప్పనిసరిగా వేయించాలి

-పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయించడం మంచిది..

-పశు సహాయకురాలు సంధ్య రమేష్,శేఖర్,శ్రీనివాస్,గంగయ్య

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 22 :-



ఇచ్చోడ మండలంలోని ముక్రా-బి మరియు దేవుల్ నాయక్ తండా గ్రామంలో గల గేదెలు మరియు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడంతో పాటు మరియు పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పశు సహాయకురాలు సంధ్యతో పాటు పశు వైద్య సిబ్బంది రమేష్,శేఖర్,శ్రీనివాస్,గంగయ్యతో పాటు పాడి రైతులు కూడా పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక


## ఘనంగా కొమరం భీమ్, ఎస్. ఆర్. శంకరన్ జయంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో కొమరం భీం, ఎస్. ఆర్. శంకరన్ జయంతులను ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్ రావు లు హాజరై మాట్లాడుతూ.. కొమరం భీమ్ గోండు బొబ్బిలి, ఆదివాసి సమాజానికి హక్కులను సాధించిన మహావీరుడు. జల్ జంగల్ జమీన్ నినాదంతో, నిజాం సర్కార్ ను గడ గడ లాడించిన వీరుడు అన్నారు. ఎస్ఆర్ శంకరన్ గిరిజన సమాజానికి పాఠశాలలు, గురుకులాలు స్థాపించారు. సాంఘిక సంక్షేమ శాఖలో గురుకులాలు తెప్పించి, వెనుకబడిన తరగతుల అందరికీ విద్యనందించిన మహానీయుడు ఎస్సార్ శంకరన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా కార్యదర్శి మోకాల వెంకన్న, మండల కార్యదర్శి చుంచ బాలయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కల్తి పాపయ్య, మల్లయ్య, బాల్య, యశోద, స్వరూప, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సుధాకర్, కృష్ణ, తిరుపతి, రమేష్, మోహన్, సుశీల, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాజగోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు న్యాయవాది పంద్రం శంకర్ .



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 22:-

నిరంకుశత్వానికి, దమననీతికి ఎదురు నిలిచి "జల్-జంగల్-జమీన్" నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడి తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వీరుడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ మరియు రాజ్ గోండ్ సేవా సమితి నాయకులతో కలిసి కొమురం భీమ్ విగ్రహం వద్ద కొమురం భీమ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్తిత్వ పోరాటాలకు కొమురం భీమ్ ప్రతీక అని కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినదామే స్ఫూర్తి గా తీసుకొని ఆదివాసీ హక్కులను కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో రాజ్ గోండ్ సేవా సమితి ఉపాధ్యక్షులు రామేల్లి భోజన్న బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు ఉపాధ్యక్షులు కుర్మే రాజన్న బోథ్ మండల అధ్యక్షులు తొడసం గోపాల్ అధ్యక్షులు కనక అమృత్ రావు ఉపాధ్యక్షులు మండాడి మోహన్ సలహా దారులు మండాడి రాము సభ్యులు ఆత్రం మోహన్ మాడవి కృష్ణ పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లిలోని పాఠశాలలను తనిఖీ చేసిన జడ్జి

-తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరి .




చిట్యాల, అక్టోబర్ 22( తెలంగాణ పత్రిక):

మొగుళ్ళపల్లి మండలంలోని ఎం. జె. పి స్కూల్, కస్తూర్బా స్కూల్, గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన విలేజ్ లీగల్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ను తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరీ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో కలిసి వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం పంచాక్షరి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,నాణ్యతమైన భోజనం ,చదువు బోధించాలని, స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఏ లక్ష్యం కోసం చూస్తున్నారో ఆ లక్ష్యం అందే వరకు ఉన్నతమైన చదువులు చదివి మీ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎల్.వి మంగళపల్లి శ్రీనివాస్, ఎస్ ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి భారీ స్పందన - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్







-అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు భారీ ఎత్తున మెగా రక్తదాన శిబిరం నిర్వహణ.

-జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 817 మంది ప్రజలు, యువత, పోలీసులు.

-స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ

-ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుత ప్రశాంత జిల్లా కు కారణం.

-అత్యవసరమైన సమయంలో ప్రాణాలను కాపాడేది రక్తం, రక్తదానం మహోన్నతమైనది.

-ప్రజారక్షణకై పండుగలను సైతం త్యాగం చేస్తూ విధి నిర్వహణలో ఉండే వ్యవస్థ పోలీసు వ్యవస్థ.

-రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 22 :-

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రక్తదాన శిబిరానికి భారీ ఎత్తున స్పందన లభించిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేయబడిన రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి, భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అమరవీరుల జ్ఞాపకార్థం వారు చేసిన సేవలను స్మరిస్తూ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ రక్తదాన శిబిరాలలో దాదాపు జిల్లా వ్యాప్తంగా 817 యూనిట్ల రక్తాన్ని పోలీసులు, ప్రజలు, ఔత్సాహికుల రక్తాన్ని రిమ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానాన్ని చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవడం జరిగింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ స్వయంగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అమరవీరుల సమస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఒకప్పటి పోలీసులు చేసిన త్యాగాలను జిల్లా ప్రజలకు సవివరంగా వివరించి పోలీసులు చేసే విధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఒకప్పటి అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణ కి కారణమని గుర్తు చేశారు. ప్రజలు పోలీసు అమరవీరులను స్మరిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. వృత్తిరీత్యా పోలీసులు ఉన్నతమైన వ్యక్తిత్వ భావాలు కలవారని, వారిని ప్రజలు గౌరవించాలని, రాత్రనకా, పగలనకా, పండుగలు, కుటుంబ సభ్యులను విడిచి, ప్రజా ధన ప్రాణ మాన రక్షణలో 24 గంటలు పోలీసు యంత్రాంగం విధి నిర్వహణలో ఉంటారని తెలిపారు. జిల్లా అభివృద్ధి పథంలో వెళ్లడానికి సంఘవిద్రోహశక్తులు ఆటంకాలుగా మారుతారని, మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి సంఘవిద్రవశక్తులతో పోరాడుతూ జిల్లా పోలీసు వ్యవస్థ అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. రక్తదానం శిబిరం పెద్ద ఎత్తున ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డాక్టర్లు, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిమ్స్ సిబ్బంది, ఎన్జీవో నాయకులు, ప్రజలు, యువజన సంఘాలు, ప్రైవేటు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ జల్ జంగిల్ జమీన్ ఒక జీవన తత్వం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 ధర్మారం

యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక వారి ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వేగోళం రిషి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనది. ఆదివాసీల ఉత్కంఠ, ప్రగతి కోసం చేసిన పోరాటాలు, కొన్ని శతాబ్దాల కాలం గడిచినా, అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేకపోయాయి. అయితే, తెలంగాణలో కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచింది. ఆయన మాటల్లో "జల్, జంగిల్, జమీన్" అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి. 1901 లో అక్టోబర్ 22 రోజున






ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడు. అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండింది. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడు. నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారు. అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించిందిబీ అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైంది." అని వివరించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బద్దం రవీందర్ గారు అన్నడ మైపాల్ వెంకటేష్ కొమురయ్య ఎల్లయ్య మహేందర్ వంశీ రెడ్డి మధుచారి శంకర్ కీర్తన్ యువశక్తి యూత్ ప్రధాన కార్యదర్శి రాకేష్ నితిన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతకు యోగా, ధ్యానం అవశ్యం

-క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ ఉద్బోధ

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక

మెరుగైన ఏకాగ్రత, అంతర్గత సామరస్యం కోసం విద్యార్థులు, అధ్యాపకుల దైనందిన జీవితంలో యోగా, ధ్యానాన్ని భాగస్వామ్యం చేయడం అవసరమని ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి, క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ అన్నారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్టూడెంట్ లైఫ్ విభాగం సహకారంతో యోగా, ధ్యాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రెండు విడతలుగా "సాధన యోగా, ధ్యానం" పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. సద్గురు జగ్గీ వాసుదేవ్ మార్గదర్శకత్వంలో సద్గురు గురుకులం వద్ద శిక్షణ పొందిన శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు, సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు రెండు సెషన్లుగా నిర్వహించారు.






వ్యక్తిగత శ్రేయస్సు, వృత్తిపరమైన క్షమత పెంపు లక్ష్యంగా యోగా, ధ్యానాన్ని శక్తివంతమైన అభ్యాసాలుగా పరిచయం చేశారు. "యోగా అనేది మనస్సు, శరీరం, శ్వాస ఏకమయ్యే మార్గం. సమతుల్యత యోగాలో మొదటి అడుగు," అని శ్రీకాంత్ తెలిపారు. శ్వాస, మనస్సు మధ్య లోతైన సంబంధాన్ని వివరించిన ఆయన, ముక్కు ద్వారా శ్వాసించడం ద్వారా శరీరంలోని శక్తి మార్గాలను శుద్ధి చేసే నాడీ శుద్ధి ప్రాణాయామంను ప్రాక్టీస్ చేయించారు. అనంతరం సద్గురు సూచనలతో సుమారు ఏడు నిమిషాల ధ్యానాన్ని సభ్యులతో సాధన చేయించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా హాజరయ్యారు. వీరిలో చాలామంది ఇలాంటి యోగా, ధ్యాన శిక్షణలకు క్రమం తప్పకుండా హాజరుకావాలన్న ఆసక్తి వ్యక్తం చేశారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఎస్. వెంకటేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 22:

పెబ్బేరు పట్టణ: శబరిమల అయ్యప్పస్వామి అనుగ్రహం కోసం ప్రతి ఏటా "కార్తీక్ మాస పర్వదినం" పురస్కరించుకొని అయ్యప్ప స్వామి దీక్షలు ప్రారంభమవుతాయి. దీక్ష స్వీకరించిన స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు వసతులు సమకూరుస్తారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వీకరించిన స్వాములకు బుధవారం నుంచి "మకర జ్యోతి" జనవరి 14వతేది వరకు "నిత్య అన్నదానం" ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అయ్యప్ప స్వాములకు కూడా అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# 55వ డివిజన్‌లో ఘనంగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**-మేయర్ నీరోజా చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల అందజేత**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 22, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ పరిధిలో కళ్యాణలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను నగర మేయర్ శ్రీమతి నీరోజా గారు ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మేయర్ నీరోజా మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ముఖ్యంగా పేద కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు అండగా నిలిచే కళ్యాణలక్ష్మి పథకం ఎంతోమంది



జీవితాల్లో వెలుగులు నింపింది," అని అన్నారు. లబ్ధిదారులు ఈ సాయం ద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించుకొని ఆనందంగా తమ కూతుళ్ల వివాహాలు నిర్వహించగలుగుతున్నారని ఆమె పేర్కొన్నారు. తదుపరి మాట్లాడుతూ, "ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తోంది. ఈ పథకాలు ఎటువంటి జాప్యం లేకుండా లబ్ధిదారుల చేతికి చేరేలా చర్యలు కొనసాగుతాయి," అని మేయర్ నీరోజా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పొట్ల వీరేందర్, మంధాడాపు నాగేశ్వరరావు, మోతుకూరి శ్రీనివాసరావు, పంతంగి రవి, కర్లా రంగారెడ్డి, పెంబుల పాపారావు, ఎల్. రాము, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం మరియు మేయర్ నీరోజా కి కృతజ్ఞతలు తెలిపారు.

# అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి

**-సుభాష్ చౌరస్తాలో అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 22:

పెబ్బేరు అష్ఫాఖుల్లా ఖాన్ జయంతిని పెబ్బేరు చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు. అయన చిత్ర పటానికి పులా మాలలు వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ జబ్బార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటములో అష్ఫాఖుల్లా ఖాన్ త్యాగం గురించి వివరించారు. దేశ సమగ్రతకు పాటుపడిన మహనీయుడని, బ్రిటిష్ ప్రభుత్వంనికి వెతిరేకంగా విప్లవ ఉద్యమం చేసిన ఉక్కు మనిషిగా అభివర్ణించారు ఉత్తరప్రదేశ్ లోని షాజ హన్ పూర్



గ్రామంలో జమిందర్ సంపన్న కుటుంబలో పుట్టిన మహనీయుడు అని ఉన్నత చదువులు చదివి కవిగా చరిత్ర కు ఎక్కరాని పరాయి పాలకులపై వ్యతిరేకంగా తన కవిత్వంలో రాశారాని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షతులై హిందూస్తాన్ రిపేబ్లీ కన్ అసోసియేషన్'లో చేరి కొన్ని పోరాలలో చురుకుగా పాల్గొన్నారాని, వివరించారు. పట్టుదల విప్లవ్వద్యమం పట్ల నీబద్ధత కలిగిన అయన 27 సంవత్సరాలకే ఉరి కోయ్యలకు ఎక్కారు, ఉరి తదును స్వయంగా తన మెడలో వేసుకున్న మహా మనిషి అష్ఫాఖుల్లా ఖాన్'గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అవాజ్ కమిటీ కార్యదర్శి ఎండీ పెద్ద ఖాజా, అవాజ్ మండలం కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హుస్సేన్, మాజీ కో అప్షన్ ఎండి ముస్తాక్, ఉపాధ్యక్షులు నిజమోద్దీన్, అర్బబ్, మొహమ్మద్ ఖతల్ భాయ్,పట్టణ అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎండీ బద్రుద్దీన్ ఎంఐఎం అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్, బాషా ఆర్టీఓ ఏజంట్, అతీఖ్ పాషా, రహుల్ జావీద్, మొయిన్, ఏక్బాల్. ఖాయూమ్ తదితరులు పాల్గొన్నారు.

# "డ్రోన్లతో వ్యవసాయం ఎంతో ప్రయోజనకరం

**-డ్రోన్ల కొనుగోలుపై బ్యాంకు రుణాలు**

సదాశివనగర్, అక్టోబర్22,(తెలంగాణ పత్రిక):

ఆధునిక పద్ధతుల్లో పంటలను సాగు చేసి రైతులు అధిక దిగుబడులను సాధించేందుకు డ్రోన్లు ఎంతో కృషి చేస్తుందని సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్ పరిశ్రమ ప్రెసిడెంట్ శంకర్ రావు అన్నారు. భారత ప్రభుత్వము డీజీసీఏ అను సర్టిఫికెట్ తో గాయత్రిఏరో డ్రోన్ల వినియోగంపై సదాశివనగర్ రైతుల వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి వ్యవసాయాన్ని హైటెక్ గా మార్చాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు సమయం ఆదా అవుతుందని ఇవే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలు కూడా



ఉంటాయని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చేసే ఖచ్చితమైన వ్యవసాయం దేశంలోని రైతులకు మెరుగైన ఎంపికలను అందిస్తుందని అన్నారు. డ్రోన్లను ఉపయోగించి,రైతులు ఖర్చు తగ్గించడం..సమయం ఆదా చేయడం ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చని కొనియాడారు. సాంప్రదాయ పద్ధతిలో పురుగుమందులు పిచికారీ చేయడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గాయత్రి షుగర్ పరిశ్రమ అడ్లూరు ఎల్లారెడ్డి,నిజాంసాగర్ పరిధిలో రెండు సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటుచేసి కొత్తగా డ్రోన్లు తీసుకున్న రైతులకు ఏడు రోజులో వినియోగంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఏడు లక్షల 50 వేలు డ్రోన్ ఖరీదు ఉండగా చెరుకు రైతులకు ఒక లక్ష సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహారాష్ట్ర,కేరళ,ఛత్తీస్గడ్ వంటి రాష్ట్రంలో అమలు కావడం త్వరలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం రైతులకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల రైతులకు బ్యాంకు లోన్ సదుపాయం అందేటట్టు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు,ఫైనాన్స్ మేనేజర్ మాలకొండయ్య,ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్,రైతులు పాల్గొన్నారు.

# రాయికోడు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను మండల విద్యాధికారి మానయ్య తనిఖీ

సంగారెడ్డి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా రాయికోడ్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (TSWREIS) రాయలాకోడ్ పాఠశాలని మండల విద్యాధికారి శ్రీ మనయ్య ఎల్.ఎఫ్.ఎల్ హెడ్‌మాస్టర్ శ్రీ బి. శ్రీనివాస్ గారు మరియు జెడ్.పి.హెచ్.ఎస్ రాయికోడ్ ఉపాధ్యాయులు శ్రీ ఖైరత్ అలీ గారు సందర్శించారు. పాఠశాలలో బోధనా కార్యక్రమాలు, విద్యార్థుల క్లాస్‌రూం ట్రాన్సిషన్ (తరగతి మార్పులు, బోధన పద్ధతులు) పరిశీలించి, ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని అభినందించారు. విద్యార్థులు



పాఠ్యాంశాలపై చూపుతున్న ఆసక్తి, క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత పాఠశాలలో వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూచి (టెస్ట్ చేసి), భోజన నాణ్యత, పరిశుభ్రత పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సమతుల ఆహారం



అందించడంలో పాఠశాల యాజమాన్యం చూపుతున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్శన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది తమ పాఠశాల పట్ల ఉన్న నిబద్ధతను, విద్యార్థుల అభివృద్ధి పట్ల కృషిని వివరించారు.

# రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ

/కామారెడ్డి, అక్టోబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న మంజుల కు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన ప్రశాంత్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చునని అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు,రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.




# రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివయ్యకు ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 22:

పెబ్బేరు పట్టణ: కార్తీక మాసం రాగానే దేశంలో ఉన్న శివాలయాలు కిటకిటలాడుతాయి. కార్తీక మాసం శివుడికి ఎంతో ప్రీతి అన్ని కార్తీక మాసం లో శివుడికి అభిషేకాలు, అష్టోత్తరాలు, ఆకాశదీపం, శివపార్వతుల కళ్యాణం వివిధ కార్యక్రమాలు చేపడుతుంటారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటిరోజు తెల్లవారుజామున రామలింగేశ్వరునికి అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అలంకరణ అనంతరం స్వామికి అష్టోత్తరాలు, ఆకాశదీపంతో ప్రత్యేక మంగళ హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శివ భక్తులు పాల్గొన్నారు.

# బోర్‌కు మరమ్మతులు చేయించిన యువత




బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 22:-

ఇచ్చోడ, హనుమాన్ పల్లి హనుమాన్ గల్లి లో గత నెల రోజులుగా సరఫరా లేక ఇక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని స్థానిక యువకులు గ్రామపంచాయతీ సిబ్బందికి విన్నవించడం జరిగింది మత్తుల ఖర్చు నిమిత్తం స్థానిక యువ నాయకుడు అయినటువంటి మైల మహేష్ కుమార్ టిఆర్ఎస్ యూత్ మండల్ ప్రెసిడెంట్ శాంతపూర్ రాజేశ్వర్ మాల సంఘం మాజీ అధ్యక్షులు వసంత ఖర్చులతో ప్రస్తుత మరమ్మత్తులు చేయించడం జరిగింది ఇప్పుడు యధావిధిగా నీటి సరఫరా మొదలైంది కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మాలధారణ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 22:

పెబ్బేరు పట్టణ: దేశ నలుమూలల అయ్యప్ప స్వామి భక్తులు ఎక్కడ ఉన్నా "కార్తీకమాసం" రాగానే అయ్యప్ప స్వామి దీక్షలు స్వీకరిస్తారు. కార్తీక మాసం రోజు నుంచి మకరజ్యోతి దర్శనం వరకు ఎక్కువగా మాలధారంలో ధరిస్తుంటారు. అలాగే మెట్ల పూజ కూడా కొంతమంది స్వాములు దీక్షలోనే ఉంటారు. అందులో భాగంగానే వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని అయ్యప్ప స్వాములు 60 మంది అయ్యప్పస్వామి దీక్షను స్వీకరించారు. నేటి నుంచి మండలకాలం పాటు అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షలో ఉంటూ ఉదయం, సాయంత్రం తలస్నానాలు ఆచరించి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఏకభుక్తం తో "భిక్ష" స్వీకరిస్తారు. నేలపై సేద తీరుతారు. కఠినమైన నియమాలతో ఉంటారు. మాలధారణ వేసిన స్వాములు గురుస్వామికి అనుసంధానంలో ఉంటూ, స్వామివారి సేవలు చేస్తూ, నిత్యం అయ్యప్ప స్వామి నామస్మరణ స్మరిస్తూ మండల కాలం పాటు దీక్ష కొనసాగించాలని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు, అయ్యప్ప స్వాములు ,భక్తులు పాల్గొన్నారు.



## ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీక కొమరం భీం

**-గ్రంథాలయ అధికారి**



వాంకిడి, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):- ఆదివాసీల ఆరాధ్య దైవం, పోరాట యోధుడు కొమరం భీమ్ 125వ జయంతి వేడుకలు వాంకిడి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి సదానందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. "జల్, జంగల్, జమీన్" నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం నిజాం పాలకులతో వ్యతిరేకంగా కొమరం భీమ్ సాగించిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించారు. ఆయన త్యాగాలను కొనియాడుతూ, ఆదివాసీ ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక అని పేర్కొన్నారు. భీమ్ జీవితం నుంచి యువత ప్రేరణ పొందాలన్నారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణలో ఆయన పాత్రను వివరించారు. పాఠకులు వడ్లూరి విలాస్, దుర్గం చమల్, ఉప్రే యోగదీప్, పవన్, అశోక్ అంగన్వాడీ టీచర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**-పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి**



శివంపేట/తెలంగాణ పత్రిక 22

శివంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన బుడిగే మల్లేష్ కూతురు బుడిగే రోజా మూడు రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఆ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం 5000 రూపాయలు మరియు 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి శివంపేట మండలం పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంప్ ఆఫీస్ లో పుట్టినరోజు వేడుక

**-దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విశేషంగా నిర్వహణ**



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రజాసేవకుడు ఎన్నికల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు నాగేశ్వరరావు గారికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పాల్గొన్నవారు చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు, మొగిలిచర్ల సైదులు, వంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, వెనిగల్ నాగేశ్వరరావు, షేక్ ఇమామ్ భాయ్, కాంపాటి రమేష్ ఎయిర్టెల్ నరసింహారావు, సత్యనారాయణ రాజు, వల్లూరి తిరుపతిరావు తదితరులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్ని గళ్ళ నాగేశ్వరరావు ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో సానుకూల మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. ఆయనకు దీర్ఘాయుష్మత్త్వం, ఆరోగ్యం, ఆనందం కలగాలని అందరూ కోరుకున్నారు. వేడుకలో పాల్గొన్న నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆనందంగా కేక్ కట్ చేసి, పేదలకు మిఠాయిలు పంచారు. కార్యక్రమం సాన్నిహిత్యపూర్వక వాతావరణంలో జరిగింది.

## మణుగూరు సురక్ష బస్టాండ్ లో పోలీసులు తనిఖీలు

**- డ్రగ్స్ తీసుకోవడం వల్ల నష్టాలను వివరించిన డిఎస్పి**

పినపాక ఆర్ సి,, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)



మణుగూరు సురక్ష బస్ స్టాండ్ లో మణుగూరు డిఎస్పీ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. బుధవారం డి.ఎస్.పి రవీందర్ రెడ్డి ప్రయాణికులకు డ్రగ్స్ వల్ల నష్టాలు వివరించారు. గంజాయి రవాణా చేసే వారికి ఎవరు సహకరించవద్దని తెలిపారు. సహకరించిన వారిపై సైతం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నగేష్ పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు

**-పెబ్బేరు మోడల్ కళాశాలలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు**

**-కొమరం భీమ్ జల్ జంగిల్ జమీన్ ఒక జీవన తత్వం**





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 22: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేర్ శాఖ కేంద్రంలో మోడల్ కళాశాలలో కొమరం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ కొమరం భీమ్ జల్ జంగిల్ జమీన్ ఒక జీవన తత్వం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనది. ఆదివాసీల ఉత్కంఠ, ప్రగతి కోసం చేసిన పోరాటాలు, కొన్ని శతాబ్దాల కాలం గడిచినా, అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేకపోయాయి. అయితే, తెలంగాణలో కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచింది. ఆయన మాటల్లో "జల్, జంగిల్, జమీన్" అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి. 1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడు. అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండింది. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడు. నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారు. అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించిందిబీ అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైంది." భీమ్ యొక్క మొదటి తిరుగుబాటు, తన కుటుంబం భూమి కోల్పోయి కెరమెరి ప్రాంతానికి వలస వెళ్ళిన తర్వాత జరిగింది. అక్కడ కూడా జమీందారీ వ్యవస్థ తన పిరికివంతుల పాలన కొనసాగించింది. భీమ్, అప్పటి న్యాయవిరుద్ధ పరిస్థితులపై తిరుగుబాటు చేసి, తాను నమ్మిన విలువల కోసం పోరాటం మొదలు పెట్టాడు. ఆయన ఉద్యమం ఎటువంటి విరోధం, భయాన్ని తలపెట్టకుండా, ఒక నమ్మకం, ఆశతో సాగింది. అస్సాం టీ తోటల్లో పని చేస్తూ పన్నుల నుంచి విముక్తి కోసం, కార్మికుల హక్కులపై అవగాహన పెంచుకున్న భీమ్, తిరిగి తన స్వస్థలానికి వచ్చి గిరిజనుల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మొదలుపెట్టాడు. ఆయన ఏకైక లక్ష్యం ం గిరిజనుల జీవితంలో ఆత్మగౌరవం, స్వేచ్ఛను తీసుకురావడం. అందుకే, 1930లో నిజాం పాలనకు వ్యతిరేకంగా "జల్, జంగిల్, జమీన్" అనే నినాదాన్ని ముందుకు నడిపించాడు. ఇది గిరిజనుల పర్యావరణ హక్కులు, భూమి, నీరు, అడవి పట్ల ఉన్న సంబంధాన్ని ప్రతిబింబించింది. కొమరం భీమ్ ఉద్యమం 1928%-%1940 మధ్య జోడేఘాట్ అడవుల్లో కేంద్రంగా ఏర్పడింది. భీమ్ తన సహచరులతో కలిసి, నిజాం ప్రభుత్వానికి సవాలు విసిరి, ఈ ప్రాంతం నుండి పోరాటం నడిపించాడు. రజాకార్ల దుర్మార్గాలు, నిజాం సైన్యం తమ కార్యకలాపాలను నిరోధించడానికి ప్రయత్నించాయి. కానీ భీమ్ తిరిగి, తన మనుగడతో గెరిల్లా పోరాటం చేసాడు. అతని పోరాటం భక్తి, చైతన్యం ఆధారంగా కొనసాగింది. ఎప్పటికప్పుడు ఈ పోరాటం స్వతంత్రతకే పరిమితం కాకుండా, గిరిజనుల జీవనహక్కుల పరిరక్షణకు, భూమి, అడవి వంటి జీవనాధారాలకు సంబంధించినది. 1940లో, అక్టోబర్ 27న, నిజాం సైన్యం జోడేఘాట్ వద్ద భీమ్ స్థావరాన్ని ముట్టడించింది. తుపాకులు తక్కువగా ఉండి, కానీ అతని ధైర్యం మరియు శక్తి ప్రాచుర్యం పొందింది. చివరగా, నిజాం సైన్యం చేతిలో వీరమరణం పొందిన భీమ్, గిరిజన చరిత్రలో శాశ్వత స్థానాన్ని పొందాడు. ఆయన పోరాటం మృతిచెందినా, "జల్, జంగిల్, జమీన్" అనే తత్వం ప్రతిఫలిస్తుంది. భీమ్ పోరాటం హింస పట్ల వ్యతిరేకంగా సాగింది. మావోయిస్టు వర్గాలు ఆయన పేరు, ఉత్పత్తికి వినియోగించే ప్రయత్నాలు చేసినా, భీమ్ పోరాటం సాయుధ పోరాటం కాదు, ప్రజల మనోధైర్యం ద్వారా ప్రజా హక్కులను సాధించేందుకు సాగినది. ఆయన తత్వం హింస పట్ల నిరసన, శాంతి మరియు సహకారంలో నడిచింది. అతని జీవితం ఆత్మగౌరవాన్ని, గిరిజనుల హక్కులను కాపాడేందుకు సరికొత్త దిశను చూపింది. ఆయన ఆలోచనలు, "జల్, జంగిల్, జమీన్" నినాదం, నేడు పర్యావరణ పరిరక్షణ, గిరిజన హక్కుల సాధన, స్వాభిమానానికి మార్గదర్శిగా నిలిచాయి. ఈ సందేశం, 2006లో పార్లమెంటు ఆమోదించిన "ఫారెస్ట్ రైట్స్ యాక్ట్" ద్వారా చట్టబద్ధంగా ప్రయోజనంగా మారింది. పర్యావరణం, వనరుల పరిరక్షణ, స్థానిక సమాజ హక్కులు, ప్రజాస్వామ్య స్వయంపరిపాలన పై భీమ్ ఉద్భవించిన ఆలోచనలు నేటి రోజున, సమకాలీనంగా మారాయి. ఇది కూడా మనం గమనించాల్సిన అంశం, కొమరం భీమ్ త్యాగం హింసతో కాకుండా, ప్రజా చైతన్యంతో ప్రేరేపితమైంది. "జల్, జంగిల్, జమీన్" ఆయన తత్వం మనలో గౌరవాన్ని, ప్రకృతిని, స్వాభిమానాన్ని పరిరక్షించడానికి మైలు రాయి. భీమ్ జీవితం, 21వ శతాబ్దంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలి. మనం పర్యావరణ మార్పులతో, మౌలిక హక్కుల లేమితో బాధపడుతున్న ఈ కాలంలో, కొమరం భీమ్ నినాదం మరింత ప్రాసంగికంగా మారింది. ఆయన పోరాటం కేవలం గిరిజనుల హక్కుల కోసం మాత్రమే కాదు, మన అందరి భవిష్యత్తు కోసం. "జల్, జంగిల్, జమీన్" అనే నినాదం నేటి యువతకు మార్గదర్శకం కావాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకుమార్ నగర కార్యదర్శి శివ, ఓంకార్ కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన టాస్ వన్ ఫైలేరియా వ్యాధి నిర్ధారణ సర్వే





లక్షెట్టిపేట, అక్టోబర్ 22, తెలంగాణ పత్రిక: మండలం లోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 13 నుండి చేస్తున్న ఫైలేరియా వ్యాధి నిర్ధారణ టాస్ వన్ సర్వే బుధవారం నాటితో ముగిసిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.... మండలంలోని ప్రజలందరికి 2021 నుండి 2023 వరకు వరుసగా మూడు సంవత్సరాల పాటు బోధకాల నివారణ మాత్రలను అందజేయడం జరిగిందన్నారు. నాలుగో విడుతల బోధకాలు వ్యాధి ఎలిమినేషన్ లో భాగంగా వ్యాది వ్యాప్తి ఏవిధంగా వుందో తెలుసుకోవడానికి టాస్ వన్ సర్వే నిర్వహించామని తెలిపారు. మండలం లోని వెంకట్రావుపేట, చందారం, మోదెల, ఇటిక్యాల నాలుగు గ్రామాలలో ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ర్యాండమ్ గా 60 ఇళ్ళలోని 105 మందికి మొత్తం 240 ఇళ్ళలోని 420 మందికి ర్యాపిడ్ టెస్ట్ కిట్ ద్వారా ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి నివేదికలు ఉన్నతాధికారులకు పంపుతున్నామని సర్వే వివరాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్లు శోభ, మార్త, ల్యాబ్ టెక్నీషియన్ అజీజ్ ఖాన్, ఎంఎల్ హెచ్ పీ లు సుమలత, రజిత, స్రవంతి, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్ వేణు , ఏఎన్ఎంలు తిరుమల, మంకుబాయి ,యేసువర , విజయదర్శిణి, చిలుకమ్మ, నర్సమ్మ, సారాజ్యోతి మరియు ఆయా గ్రామాల ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది





**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-అనుపురంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం**

వేములవాడ అర్బన్, అక్టోబర్,22, తెలంగాణ పత్రిక. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 20 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

-అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం- వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

-అమరుల త్యాగఫలం వలనే మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నాం

-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.

వేములవాడ రూరల్, అక్టోబర్, 22, తెలంగాణ పత్రిక.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని,చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు అని రూరల్ ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్




ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ



విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహకంగా పాల్గొన్నారు. గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్,ఉపాధ్యాయులు,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ మజీద్, బాపు రెడ్డి హెడ్ కానిస్టేబుల్, రిసెప్షన్ కానిస్టేబుల్ శంకర్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు, ట్రాఫిక్ నియమాలపై 'ఓపెన్ హౌస్'



-సమాజంలో బాధ్యత గల పౌరులుగా మారేందుకు పునాది

-వేములవాడ ఇన్స్పెక్టర్ వీరా ప్రసాద్

వేములవాడ, అక్టోబర్,22,తెలంగాణ పత్రిక.

వేములవాడ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరా ప్రసాద్, ఆర్ఎస్ఐ రాజు మరియు ఇతర సిబ్బందితో కలిసి విద్యార్థుల కోసం 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు పోలీసు శాఖ యొక్క పనితీరు, విధులు మరియు ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడమే. ఈ



సందర్భంగా, పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీసులు నిర్వర్తించే విధులు, వారి బాధ్యతలు, నేర నివారణకు వారు తీసుకునే చర్యల గురించి అధికారులు విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. అలాగే, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ నియమాలు, వాటిని పాటించాల్సిన ఆవశ్యకత మరియు రోడ్డు ప్రమాదాలను నివారించే పద్ధతులను ప్రదర్శనలు మరియు చర్చల రూపంలో వివరించారు. ఈ 'ఓపెన్ హౌస్' ద్వారా పిల్లలలో చిన్ననాటి నుంచే పౌర బాధ్యతా భావం మరియు భద్రత పట్ల అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది.



విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని, పోలీసు అధికారులను తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీరా ప్రసాద్ మాట్లాడుతూ. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసుల మరియు ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. నేటి విద్యార్థులు భవిష్యత్ తరాలకి బాధ్యత గల పౌరులుగా మారేందుకు ఇవి బలమైన పునాది అవుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఆర్ఎస్ఐ రాజు మరియు సిబ్బంది కృషిని ఆయన అభినందించారు.

# భక్తుల మనోభావాలు దెబ్బతినెలా ఆలయ అధికారుల పని తీరు

-శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ మూసివేత పై వచ్చిన ప్రచారాల పై స్పందించిన ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు పోతు అనిల్

వేములవాడ, అక్టోబర్,22, తెలంగాణ పత్రిక.

దక్షిణకాశి గా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అభివృద్ధి పేరుతో ఈరోజు మూసివేస్తున్నాం అని సోషల్ మీడియాలో న్యూస్ లో రావడం భక్తుల హిందువుల మనోభావాలు దెబ్బతిసేలా వున్నాయిని అభివృద్ధి ఇతర పనులకు సమయం ఇప్పుడే దొరికిదని విశిష్ట కార్తీక మాసం లో శివయ్యకు పూజలు దీపారాధన ఎంతో మందికి



మొక్కులు ఉంటాయిని శివ రాత్రి తరువాత పనులు చేసుకోవాలని హిందూ సంఘాలు రాజకీయ పార్టీలు చెప్పిన కూడా ఆలయ అధికారులు వారికి ఇష్టం వచ్చినట్లు భక్తులకు దర్శనాలు బంద్ చేస్తయున్నామని. మళ్ళీ లేదు లేదు దర్శనం కల్పిస్తాంని భక్తులను ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని తుఫాన్ హెచ్చరికలాగా చేయడం హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయిని వెంటనే ఆలయ ఈఓ మీడియా ముఖంగా మాట్లాడి తగు నిర్ణయం చెప్పాలి అని లేని పక్షంలో ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నాలకు దిగుతామన్నారు.

# న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం

-శాలువాతో సన్మానించి, పూల మొక్క అందజేత

-వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ, అక్టోబర్,22, తెలంగాణ పత్రిక.

వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి గారు ఆరు నెలల కాలం మెటర్నటీ సెలవులో వెళ్లి, నేడు తిరిగి మళ్ళీ బాధ్యతలు చేపట్టడంతో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి



పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బెంచ్ కు బార్ కు మధ్య సత్సబంధాలు బలంగా ఉండాలని, న్యాయవాదులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గుజ్జే మనోహర్, సీనియర్ ఈసీ మెంబర్ కనికరపు శ్రీనివాస్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, జూనియర్ ఈసీ మెంబర్లు యమ తిరుపతి, బూర సరిత ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులు సమర్పించిన ఎమ్మెల్యే జారె

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పేదకుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ కొనసాగిస్తున్నారు ఈ క్రమంలో హైదరాబాద్లోని తెలంగాణ సచివాలయం (సెక్రటేరియట్) లో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం స్వీకరించిన 120 దరఖాస్తులను నేడు సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు



ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉపశమనాన్ని పొందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా వైద్య చికిత్స అవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందజేయాలని వారికి ప్రభుత్వ నుంచి ఉచితంగా వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ల సమస్యలపై తుమ్మల యుగేందర్ కు వినతి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈరోజు ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, యువ నాయకుడు తుమ్మల యుగేందర్ క్యాంప్ ఆఫీస్లో తెలంగాణ రాష్ట్ర రాజీవ్ ఆరోగ్యశ్రీ డి.ఈ.ఓ. సంఘం అధ్యక్షుడు వినయభాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు



ఎదుర్కొంటున్న సమస్యలను వినయభాస్కర్ వివరంగా వివరిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ల స్థిరీకరణ, వేతన సవరణ వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. దీనికి స్పందించిన యువ నాయకుడు తుమ్మల యుగేందర్ "ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలు ఎంతో విలువైనవి. వారి సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను. అవసరమైన చోట ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇచ్చారు.

# ఆటో కార్మికులకు ఉపాధి కల్పించాలి

నంగునూరు, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక):



ఉపాధి కరవై కుటుంబాలను పోషించుకోలేక ఆటో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని సిద్ధిపేట జిల్లా బీఆర్ఎస్ ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు, నంగునూరు మండల కార్మిక విభాగం అధ్యక్షుడు గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. నంగునూరులో బుధవారం మీడియాతో మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లిలోని ఎస్సీ కాలనీకి చెందిన ఆటో కార్మికుడు మార్వాడి దేవదానం బుధవారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని బాధను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటోలకు గిరాకీ తగ్గి, ఆటోలు నడవక ఆటో కార్మికులు కుటుంబాన్ని పోషించుకోలేని దుస్థితి ఏర్పడిందని చెప్పారు. గత ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారంతో ఇచ్చిన 420 హామీలలో మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికుల బతుకులు దుర్భరంగా మారాయన్నారు. మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం ఆటో కార్మికులు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోయి కుటుంబాలను పోషించుకోలేక మరణిస్తున్నారని చెప్పారు. చనిపోయిన ఆటో కార్మికుల మరణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆటో కార్మికులు తం సమస్యలు పరిష్కరించాలని కోరితే పట్టించుకోకుండా వారిపైన అక్రమ కేసులు పెడుతూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. చనిపోయిన మా ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఇస్తామన్న రూ.12 వేల భృతిని ఇవ్వడంతో పాటు, ఆటో కార్మికులకు జీవనోపాధి కల్పించాలని కోరారు.

# ప్రారంభోత్సవానికి నోచుకోని పీ హెచ్ సీ భవనం

-రోగులకు తప్పని తిప్పలు



నంగునూరు, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

అధికారులు, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవం వాయిదా పడింది. దీంతో వైద్య సేవలను అందించేందుకు వైద్యసిబ్బందికి ఇబ్బంది కలుగుతోంది. దీంతో ఈ ఆరోగ్య కేంద్రం పరిధిలోని పది గ్రామాలకు చెందిన రోగులు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవనాన్ని నిర్మించారు. నిర్మాణం పూర్తయి చాలా రోజులు అవుతున్నప్పటికీ పీహెచ్సీ తాత్కాలిక భవనంలో కొనసాగుతోంది. అరకొర వసతుల మధ్య తాత్కాలిక భవనంలో ప్రజలకు వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ కె.హైమావతి గట్లమల్యాలను సందర్శించినప్పుడు పీహెచ్ సీ తాత్కాలిక భవనంలో వైద్య సేవలను అందించడానికి వైద్య సిబ్బంది పడుతున్న తిప్పలు గుర్తించారు. శాశ్వత భవన నిర్మాణం పూర్తయినా ప్రారంభించని విషయాన్ని గుర్తించి, వెంటనే నిర్మాణం పూర్తయిన శాశ్వత భవనంలోకి మారచలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీంతో వారం కిందట కొత్త భవనంలోకి వైద్య సామాగ్రిని తరలించారు. పీ హెచ్ సీని మంత్రితో ప్రారంభం చేయించాలని స్థానిక నాయకులు పట్టుబట్టడంతో ప్రారంభోత్సవం ఆగిపోయింది. మంత్రి ప్రారంభించేంత వరకు తాత్కాలికంగా సేవలను తాత్కాలిక భవనం అయిన ఆరోగ్య ఉపకేంద్రంలోనే కొనసాగిస్తున్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ బుధవారం ప్రారంభిస్తారని ఆదేశాలు రావడంతో వైద్య సిబ్బంది హడావుడిగా వైద్య పరికరాలను కొత్త భవనానికి తరలించారు. తీరా మంత్రి పర్యటన రద్దవడంతో బుధవారం ఆసుపత్రి ప్రారంభం కాలేదు. వైద్యం కోసం తాత్కాలిక భవనానికి వచ్చిన వచ్చిన రోగులకు వైద్య పరికరాలు లేకపోవడంతో వైద్యం అందించడానికి వైద్య సిబ్బందికి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ స్థితిలో సిబ్బంది తాత్కాలికంగా రెండు కుర్చీలు, కొన్ని మందులతో తాత్కాలిక భవనంలోనే సేవలు అందించే ప్రయత్నం చేశారు. సెలైన్ స్టాండ్ వంటి కనీస సదుపాయాలు కూడా లేకుండా సేవలు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. తాత్కాలికంగానైనా కొత్త భవనంలో వైద్య సేవలను వెంటనే కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.



తెలంగాణ పత్రిక తెలుగు దిన పత్రిక



## పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం.. బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి..

**నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయం పై దాడి**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షుడు గుర్రపు యకాంబ్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజా ప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి. కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయం పై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని, టీయూడబ్ల్యూ (ఐజేయు) మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం డిమాండ్ చేశారు.

## రాష్ట్ర సరిహద్దు రవాణా చెక్ పోస్ట్ మూసివేత

వాంకిడి, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):-




రాష్ట్ర రవాణా శాఖ కార్యదర్శి ఉత్తర్వుల మేరకు కొమరం భీం జిల్లాలోని వాంకిడి మండలం లో గల తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు రవాణా చెక్ పోస్ట్ బుధవారం సంబంధిత అధికారులు మూసివేశారు. చెక్ పోస్టు ఎదుట ఉన్న బారికేడ్లు, బ్యానర్లు తొలగించారు. వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. చెక్ పోస్టులోని కంప్యూటర్లు, రిజిస్టర్లు, ఇతర పరికరాలను జిల్లా రవాణా కార్యాలయానికి తరలించాలని ఆదేశించారు. చెక్ పోస్టు సాయంత్రం 5 గంటల లోపు పూర్తిగా మూసివేయాలన్నారు. తాజా మార్గదర్శకాల ప్రకారం రవాణా శాఖ కార్యాలయాల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టారు.

## శ్రీనగర్ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారం

**-ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నెని ఫణి0ద్ర డివిజన్ కమిటీ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక



శ్రీనగర్ కాలనీ 2/B లైన్ ప్రజల అభ్యర్థన మేరకు 20సంవత్సరాల నుండి అంధకారంలో నివసిస్తు 100మీటర్ల దూరం నుండి కరెంటు తీగలు లాకొని ఇబందిపడ్తున్న సమయంలో , విద్యుత్ దీపాలు లేక గల్లీ మొత్తం అంధకారంగా మారిన సమయాన గల్లీ ప్రజలకు అండగా నిలుస్తూ, విద్యుత్ అధికారులతో మాట్లాడి ఒక్క నెల వ్యవధి లో విద్యుత్ స్థంబాలు కేబుల్స్ విద్యుత్ దీపాలు ఏర్పాటు ఏర్పాటు చేయించిన ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నెని ఫణీంద్ర బీజేపీ మాటల ప్రభుత్వం కాదు ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వం అని మరోసారి నిరూపించు కుందని అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా కోశాధికారి దువ్వల రమేష్ కాలనీ వాసులు అరుణ, సుజాత, సరస్వతి, మహేష్, మల్లేష్, నవీన్, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి

వేములవాడ, అక్టోబర్, 22, తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. వారికి ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామి అమ్మవార్ల వస్త్రాలు, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# ఖాకీ పోలీస్ ఖలేజా పోలీస్...

**-శాంతిభద్రతలలో సపరేట్ రూట్**
**-సమాజ శ్రేయస్సులో కారుణ్యుడు**
**-అక్రమార్కుల పాలిట అంకుశం**
**-అందరి క్షేమమే తన అభిమతం**

తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 22



కాలరాత్రులైనా,కరకు ఎండలైన,జోరు వానలైన,హోరు తుఫానులైన ఆపద వస్తే ఏ మతం వారైనా తమకు సమ్మతమే అంటూ అందరి క్షేమమే తమ అభిమతం అంటూ బంధుప్రీతి లేకుండా భావజన కీర్తి ఆశించకుండా, కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను,పబ్బాలను సైతం త్యజించి,టైం తో కానీ,ఏరియాతో కానీ ని పని లేకుండా డేంజర్ అని తెలిస్తే చాలు చేతిలో లాటి, పాకెట్లో గన్ను,నెత్తిన టోపీ, ఒంటి మీద ఖాకీ దుస్తులతో మేమున్నామంటూ పరుగున వచ్చి ఆపదకు అడ్డుగా నిలబడి సామాజిక భద్రతకు భరోసా కల్పించేవాడే పోలీస్.ప్రపంచమంతా నిద్రలో ఉన్నప్పుడు కూడా పోలీసు వ్యవస్థ మాత్రం మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. అటువంటి వ్యవస్థలో గత కొన్ని సంవత్సరాలు నుండి ఆర్థిక,రాజకీయజోక్యం పెరగటంతో తల్లాడ మండలం దాడులకు అడ్డాగా మారి ఎవరు ఎక్కువ భరణం చెల్లించుకుంటే వారిదే కరెక్ట్ అనే వ్యవస్థ నడుస్తున్న తరుణంలో "సత్యమేవ జయతే" అనేది నినాదమే కాదు తమ విధి విధానం అంటూ ప్రజారక్షణ తన ధ్యేయమంటూ,సామాన్యుల నుండి సంపన్నుల వరకు అందరికీ ఒకటే చట్టం అంటూ అజాతశత్రువుల నుండి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా కల్పించడమే తన లక్ష్యం అంటూ తల్లాడ పోలీస్ స్టేషన్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించి తనదైన శైలిలో అక్రమార్కుల ఆట కట్టిస్తూ, న్యాయం పై సామాన్యులకు సైతం నమ్మకం కలిగిస్తూ విధులు నిర్వహిస్తున్న ఎన్.వెంకటకృష్ణ పై "అక్షిత మీడియా " ప్రత్యేక కథనం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల గ్రామంలోనీ ఓ సామాన్య రైతు కుటుంబానికి చెందిన నూకసాని వెంకటేశ్వర్లు-అమరావతి దంపతుల ప్రథమ కుమారుడు ఎన్.వెంకట కృష్ణ. 1993 వ సంవత్సరంలో తల్లాడ మండలంలో నెలకొల్పిన పోలీస్ స్టేషన్ కు 28వ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటకృష్ణ 2012 సంవత్సరంలో ఎస్సైగా ఉద్యోగం సంపాదించి సిరిసిల్లలో విధులు నిర్వహించాడు. విధి నిర్వహణలో భాగంగా మే నెల 28వ తేదీన తల్లాడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించాడు. నాటినుండి విధి నిర్వహణలో తప్పు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదంటూ తన తోటి సిబ్బందిని సైతం ప్రక్షాళన చేసి తన మార్కును చూపించాడు. శాంతి భద్రతల కోసం ఆయన చేపడుతున్న చర్యలు సర్వత్ర ప్రశంసలు అందుకుంటున్నాయి. అవినీతి,అక్రమాల విషయంలో సిఫార్సులను సైతం బేకాతర్ చేస్తూ అక్రమార్కుల గుండెల్లో అంకుశం లా మారి రైళ్ల పరిగెట్టిస్తున్నాడు.రైతు కుటుంబాన్ని నుంచి రావటం వలన రైతు సాధక బాధకాలు తెలిసిన వ్యక్తిగా వెంటనే స్పందిస్తూ రైతు బిడ్డను అని నిరూపించుకుంటున్నాడు. బాధ్యతలు చేపట్టి ఐదు నెలల కాలంలోనే మండల పరిధిలో మిట్టపల్లి గ్రామంలో 100 కేజీల నకిలీ కాటన్ విత్తనాలను పట్టుకోవడమే కాకుండా కర్ణాటకలో ఉన్న నిందితుని




సైతం పట్టుకొచ్చి కోర్టు మెట్లు ఎక్కించాడు.బ్రాండ్ వ్యవసాయమంటూ ముద్దునూరు గ్రామంలోనీ రైతులను మోసగిస్తే కేసు కట్టి రైతులకు న్యాయం చేశాడు.గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో,కట్టడి చేయాల్సిన వ్యవస్థలకు ఫార్మాలిటీస్ ఇచ్చుకుంటూ బహిరంగంగా అక్రమ వ్యాపారం చేస్తూ నిలువచేసిన 2000 లీటర్ల టిన్నర్ ఆయిల్ ను పట్టుకొని అక్రమ వ్యాపారుల భరతం పట్టాడు.కోడిపందాలు,పేకాట స్థావరాలపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అక్రమంగా వస్తున్న 15 ఇసుక లారీలను చాకచక్యంగా పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నాడు.అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం నిల్వలను పట్టుకుంటూ రేషన్ దందాను కట్టడి చేస్తున్నాడు.మూగజీవాలను హింసిస్తూ అక్రమంగా తరలిస్తున్న వాహనాలను పట్టుకుని కేసు నమోదు చేయడమే కాకుండా 75ఆవులను గోశాలకు తరలించి వాటి ప్రాణాలను కాపాడుతున్నాడు.ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాడు.ఇలా మండలంలో అతికొద్ది సమయంలోనే ప్రజా ప్రతినిధులను ,రాజకీయ నేతలను, ఉద్యోగస్తులను, మండల ప్రజలను సమన్వయపరచుకుంటూ ప్రజారక్షణ పర్యవేక్షణలో ప్రతినిత్యం పారాహుషార్ అంటూ క్రమశిక్షణలో కాఠిన్యుడిలా సమాజ శ్రేయస్సులో కారుణ్యుడిలా కర్తవ్య నిర్వహణ చేస్తూ,అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా ఇస్తూ,సామాజిక ఆస్తులను సంరక్షిస్తూ,శాంతిభద్రతలను అనునిత్యం పర్యవేక్షిస్తూ,నేరగాళ్ళను నియంత్రించిన తల్లాడ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్ వెంకటకృష్ణకు మండల ప్రజలు సెల్యూట్ చేస్తూ శభాష్ పోలీస్ ఆఫీసర్ అంటున్నారు.

# ప్రజలు నిన్ను ఎప్పుడో "పక్కన పెట్టారు"

**-రోడ్డు మరమ్మత్తు ప్రక్రియ జరుగుతుంది అని తెలుసుకొని మెప్పు కోసం ఆరాటం.**
**-నిత్యం ఆర్-బి, సంబంధిత అధికారులని అలర్ట్ చేస్తూన్న ఎమ్మెల్యే పాయం,**
**-పిరినాకి. నవీన్, మణుగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**

మణుగూరు అక్టోబర్ 22. తెలంగాణ పత్రిక.



రోడ్ల మరమ్మతులను కూడా బాగు చేయించట్లేదని సోషల్ మీడియా లో లైకులు పొందడానికి బీ అర్ ఎస్ పార్టీ నాయకులు రోడ్ల మీద నిల్చొని ఫోటోలు దిగుతూ పనికిరాని పోస్టులు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. గతంలో టి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పాడైపోయిన రోడ్లు ఎన్నో చూశాం,అందులో ఒక తట్ట మట్టి కూడా పోసిన పాపను పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో రోడ్లు పలుమార్లు మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేసిన నిజమైన నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. సోషల్ మీడియాలో డప్పులు కొట్టుకునే మాటల ఎమ్మెల్యే కాదని ,చేసే పనిని చేతల్లో చూపించే నిస్వార్థ నాయకుడు అని అన్నారు. రోడ్డు మరమ్మతులకు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించి వర్షల ప్రభావం తగ్గగానే రోడ్డు పనులు ప్రారంభించాలని, వాటికి తగ్గ నిధులను తీసుకొచ్చి పనుల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నామని, త్వరలోనే మరమ్మతులు జరుగుతాయి అని తెలిసి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే మెప్పు పొందుతామని బీ అర్ ఎస్ చేస్తున్న ప్రయత్నం ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. అమ్ముడు పోవడానికి వెళ్లి అడ్డంగా బుక్ అయిన నువ్వు ఏ బుక్ లో ఏం రాసుకున్నా పినపాక నియోజకవర్గంలో పట్టించుకునే నాధుడే లేడని, కొంతకాలంగా ఉనికిని కోల్పోయిన నువ్వు కేవలం ఉనికి కోసమే సోషల్ మీడియాలో కాకమ్మ కబుర్లు పెడుతున్నావని తెలిపారు. విజ్ఞులైన పినపాక నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో నిన్ను పక్కన పెట్టారని, ఇకనైనా నీ పద్ధతులు ఊకదంపుడు మాటలు మానుకొని, ప్రజలకు చేరువయ్యే పనులు చెయ్యాలని ఈ సందర్భంగా సూచించారు..

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే రేగా కాంతారావు

పినపాక ఆర్ సి,, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామ పంచాయతీ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శివారపు డాక్టర్ బాబు నివాసంలో తేనేటి విందుకు హాజరై అనంతరం మొండికుంట మాజీ ఉప సర్పంచ్ మేడవరపు సుదీర్ మాతృ మూర్తి ని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. కాసారభాద రాములు సతీమణి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆడిదల సురేందర్ రెడ్డి ఇటీవల ఆపరేషన్ చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారని విషయాన్ని తెలుసుకొని వారి నివాసం నాకు వెళ్లి వారిని పరామర్శించి,యోగ చేయమని అడిగి తెలుసుకొని, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రేసు బిక్షం రెడ్డి ని పరామర్శించి వారి ఆరోగ్యం పరిస్థితి లను అడిగి తెలుసుకున్న .భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు . ఈ





కార్యక్రమం లో అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మాజీ జడ్ పి టి సి లు సుదిరెడ్డి సులక్షణ,పోశం నరసింహారావు,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మొండికుంట మాజీ సర్పంచ్,మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మద్రి మల్లారెడ్డి,మొండికుంట గ్రామ శాఖ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పాటి మన్మధ రెడ్డి,పినపాక మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,సుదిరెడ్డి గోపి రెడ్డి,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,బూర్గంపాడు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపేనా శ్రీను,నాయకులు కోర్స దుర్గ రావు,మిట్టకంటి సురేందర్ రెడ్డి,బొర్రా శ్రీను,ఎస్ సి సెల్ అధ్యక్షులు చల్లా రాజేష్,చాపా మూత్తయ్య,తాటి వెంకటేశ్వర్లు,కడారి వేణు,మందా హుస్సేన్,లకావత్ రామారావు,మండల సోషల్ మీడియా అధ్యక్షులు గజ్జి లోహిత్ యాదవ్,తాటి భద్రి,తదితర నాయకులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మేడారం మహాజాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం







**-గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ సమీక్షా.**

**ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ప్లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మాట్లాడుతూ... మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్-3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించ నున్నారు. 24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కోర్ రూట్లు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఈ ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో 24o9 ఫారెస్ట్ రోడ్లు (కచ్చా నుండి డబుల్ లేన్) రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్ లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్ - బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, మరియు 92 కోట్లతో ప్రధాన రహదారులునిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య మరియు తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఎలక్ట్రిసిటీ సిఎండి వరుణ్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ తమ ఇన్పుట్ అందించారు.

# ప్రాధమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ



**పినపాక,, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)**

కరకగూడెం మండలం పద్మాపురం పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామం నీలాద్రిపేటలో విద్యార్థులకు క్లాత్ బ్యాగ్స్, పెన్సిల్స్, వేలెజర్స్ సోప్స్, దువ్వెనలు, నోట్ బుక్స్, నేయిల్ కటర్స్ తదితర వస్తువులు సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తోలెం రమేష్ మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరై విద్యను అభ్యసించాలి. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరాస్వామి, అంగన్వాడీ టీచర్ స్వర్ణలత, ఆధార్ సంస్థ వాలంటీర్స్ ఈసం రాజబాబు, కుంజ రాము, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్ల పట్టివేత



**వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 22 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం కోర్కల్ గ్రామ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులు ఐన అంబాల రాజ్ కుమార్ ,పాశల సతీష్ ఎల్కపల్లి రాహుల్, బండ అరవింద్ కోర్కల్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

# అక్టోబర్ 29, 30 తేదీలలో సిరిసిల్లలో జరిగే సిఐటియు జిల్లా 4వ,మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**-శ్రామిక వర్గా హక్కుల సిఐటి యు జిల్లా 4వ. మహాసభల విజయవంతానికి ఆర్థిక సహకారాలు అందించి సహకరించాల్ని**

**సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 22, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో సిఐటియు పక్షాన హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్,మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం, కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పక్షాన నిలబడి అనేక సంవత్సరాలుగా కార్మికుల హక్కుల సాధనకై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కులను కాపాడుతున్న ఏకైక సంఘం సిఐటియు, అటువంటి సిఐటియు 4వ, మహాసభలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు అక్టోబర్ 29,30 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. కార్మిక వర్గ ఐక్యతను చాటే విధంగా వేలాదిమంది కార్మికులతో భారీ ర్యాలీ-ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించి భోజనాలు ఏర్పడి చేయడం జరుగుతుంది. ఇట్టి మహాసభలకు సిఐటియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలను ఉద్యమాలను సమీక్షించుకొని రాబోయే రోజుల్లో భవిష్యత్తు పోరాట కార్యచరణ రూపొందించుకొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది. ఇట్టి మహాసభలకు జిల్లాలోని పవర్లూమ్ కార్మికులు, బీడీ కార్మికులు, హ మాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ మరియు మునిసిపల్ కార్మికులు, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, హాస్పిటల్ మరియు విద్యుత్ సంస్థలో చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు,, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, వాణిజ్య వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ తమ వంతు సిఐటియు మహాసభలకు హార్దిక సహాయ సహకారాలు అందించి పోరాటాల వారిది సిఐటియుకు వెన్నుదండగా నిలవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్, మరియు హమాలి కార్మికులు గడ్డి మైపాల్, గడ్డి శ్రీకాంత్, చిలువేని రాజు, ఇటిక్యాల వీరేశం, గడ్డి ఎల్లయ్య, ర్యాగాల కనకయ్య, ర్యాగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందవద్దు

**-సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**



**సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 22, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కేశవ పెరుమండ్ల వద్దా గల వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, వారితోపాటు మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు ఎలగందుల నర్సింలు, రవీందర్ రెడ్డి తో పాటు రైతులు ఉన్నారు.

# శంకర నేత్రాలయ హైదరాబాద్ హీరో సంజోష్ ఆధ్వర్యంలో

**-కంటి పొర ఉచిత నేత్ర వైద్య శిబిరం..**

**ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**





ఏటూరునాగారం మండల కేంద్రం లోని గిరిజన భవన్ లో బుధవారం శంకర నేత్రాలయా హైదరాబాద్ , హీరో సంజోష్ ఆధ్వర్యంలో కంటి పొర ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఫౌండర్ సుబాకర్ కర్లే, కేశవరెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభిం చారు.అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ హాజరయ్యారు .ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టారు .ఇట్టి సమావేశంలో పలువురు ప్రముఖులు, అధికారులు మాట్లాడుతూ, కంటి చూపు,శుక్లాల లోపం వున్నవారు ఎక్కడికో పోవాల్సిన అవసరం లేదని, మానవ సేవే, మాధవ సేవ అంటూ,ప్రజా సేవ చేస్తున్నటువంటి, అమెరికాలో స్థిర పడ్డ ఉపేంద్ర రాచుపల్లి,సీల్ప పల్లె వారి సహకారంతో మన పల్లెటూరి హీరో సంజోష్ నిర్వహిస్తున్న మంచి కార్యక్రమం అని ప్రముఖులు కొనియాడారు. ఈ యొక్క కంటి పొర ఉచిత నేత్ర వైద్య శిబిరం 22 నుంచి 10 రోజుల పాటు,కంటి శుక్లాల పరీక్షలు నిర్వహించి,కంటి లోపం వున్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని,సుదూర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు అధికారులు సమావేశంలో మాట్లాడారు. ఇక్కడికి విచ్చేసిన వారికి 10 రోజుల పాటు భోజన సదుపాయం ఉంటుంది అని అన్నారు. అలాగే హీరో సంజోష్ మాట్లాడుతూ కంటి చూపు లోపం ఉన్న వారు శుక్లాల పరీక్షలు చేయిచుకొని,వయస్సు పెరిగిన కొద్దీ చూపు మందగిల్ల కుండా,ఆపరేషన్ కూడా చేయించు కోవాలని రోగులకు సూచించారు. అక్కడ అక్కడ నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరాల్లో ఏ వయస్సు వారు అయినా నిర్భయంగా పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పూజారి నాగేశ్వరరావు అడ్వకేటు,స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్, కన్నాయి గూడెం ఎమ్మార్వో సర్వర్,పేసా కో ఆర్డినేటర్ ప్రభాకర్, ఏ పి వో వసంత రావు,డిప్యూటీ డిఎంహెచ్ఓ క్రాంతి కుమార్,డ్యాన్స్ మాస్టర్ కోడి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి మల్లయ్య, సాయిబాబా దేవాలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు,ఆర్టీఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు వెంకన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ పాషా,నేత్ర పరీక్షలకు విచ్చేసిన రోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకపై ఉక్కుపాదం మోపిన తెలంగాణ పోలీసులు

**-ఆంధ్ర నుంచి వస్తున్న ఐదు ఇసుక లారీలను పట్టుకున్న తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ...**

**తల్లాడ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22**



ఆంధ్ర నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ఇసుక లారీలను తల్లాడ మండల ఎస్సై వెంకటకృష్ణ పట్టుకున్నారు దాని విలువ సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు ఆంధ్రాలోని దేవరపల్లి నుంచి తెలంగాణకు ఇసుక రవాణా చేస్తున్న దొండ పాటి పూర్ణయ్య అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి ఐదు ఇసుక లారీలను స్టేషన్ కు తీసుకు రావడం జరిగింది కేశ్వాపురం సమీపంలోని నేషనల్ హైవే సమీపంలో ఈ లారీలను పట్టుకున్నట్టు తల్లాడ ఎస్సై వెంకట్ కృష్ణ తెలిపారు అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ప్రభుత్వ ఆస్తికి గండి కొట్టే ఏ విధమైన పని చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని తెలిపారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ,అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేల లబ్ధిదారులను ప్రోత్సహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం లోని నందివాడ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ చేసి త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మోరం, ఇటుకలకు ఏలాంటి కొరత లేకుండా లబ్దిదారులకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తాడ్వాయి మండలం లో మొత్తం 441 ఇళ్లు మంజూరు కాగా మార్కవుట్ , వివిధ దశలో నిర్మాణ పనులు , స్లాబ్ లెవెల్, రూఫ్ లెవెల్ , బెస్మెట్ లెవెల్ లో నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసే విధంగా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి, డి ఈ సుభాష్.ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ. తహసిల్దార్ శ్వేత. ఎంపీఓ సవిత రెడ్డి. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు , ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

GENERAL NEWS

## ప్రహరీ గోడ, సదుపాయాల కల్పనకు సహకరించండి

-ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన గ్రంథ పాలకురాలు, గుమ్మడి మనీ మృదుల



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నూతనంగా నిర్మించిన గ్రంథాలయానికి చుట్టూ ప్రహరీ గోడ తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు కు గ్రంథ పాలకురాలు గుమ్మడి మణి మృదుల బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. చుట్టు గోడ లేకపోవడం వలన పశువులతో పాటు పందులు, కుక్కలు సంచరిస్తున్నాయని తద్వారా గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. అదేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు గ్రంథాలయం ప్రాంగణంలో పచ్చదనం ఉట్టిపడేలా చూడాలని, విద్యార్థులు కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బెంచ్ లు ఏర్పాటు చేయాలని, వాహనాలు నిలుపుదల చేసేందుకు షెడ్ సౌకర్యం కల్పించాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రంథాలయానికి కావలసిన అవసరాలను సదుపాయాలను కల్పించెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కొత్తగూడలో 12 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-స్త్రీ సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మైలారం రోడ్డు నుండి కొత్తగూడ బైపాస్ రోడ్డు వరకు. 12 కోట్ల రూపాయల వ్యయం తో సెంట్రల్ లైటింగ్ సిస్టం కు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, మాజీ ఎంపీ పీ, కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్, మాజీ జడ్పీటీసీ పులుసం పుష్పలత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర రావు, మండల అధికార ప్రతినిధి ఇరుప రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల నుండి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 22, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల ఆర్టీసీ డిపో నుంచి తమిళనాడు లోని అరుణాచలేశ్వరానికి ప్రత్యేక డీలక్స్ బస్సు నడపనున్నట్లు మేనేజర్ ప్రకా ష్రావు తెలిపారు. వచ్చేనెల 3న బయలుదేరి ఆంధ్రప్రదేశ్లోని కాణిపాక వినాయకుడి దర్శనం, వెల్లూరు శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శన అనంతరం మరుసటి రోజు అరుణాచలం చేరుకుంటుందన్నారు. నవంబరు 5న గిరి ప్రదక్షిణ అనంతరం బయలుదేరి.. 6న జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం చేసుకొని సాయంత్రం వరకు సిరిసిల్లకు చేరుకుంటుందన్నారు. టూర్ ప్యాకేజీ ఛార్జీలు పెద్దలు రూ.4100,పిల్లలు,రూ.3100(టాక్సు, దేవ స్థానం దర్శన ఛార్జీలు కలుపుకొని) ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు: 9063152130,9959225929, నెంబర్లని సంప్రదించాలని సూచించారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 22,( తెలంగాణ పత్రిక )



శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పరిశీలించారు,కార్పొరేటర్, మాట్లాడుతూ, యుద్ధ ప్రాతి పదికన అత్యవసర పనులను గుర్తిస్తున్నట్లు తెలిపారు, అందులో భాగంగా మార్కెట్ అభివృద్ధి పనులను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించినట్లు అన్నారు, మార్కెట్ను మోడల్ మార్కెట్గా పునర్నిర్మించే దిశగా గొప్ప సంకల్పంతో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, ఎస్ ఎల్ వీ డీ సీ ప్రెసిడెంట్ రవి యాదవ్, కౌయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రషీద్, మహమ్మద్ అజీమ్, సురేష్ రాథోడ్, రాజు, మొయిన్, దాదు, దత్త రెడ్డి, షరీఫ్, లాల, చందు మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## సిద్ధ రామేశ్వర ఆలయంతో భిక్కనూరుకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి , అక్టోబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి





భిక్కనూరు సిద్ధ రామేశ్వర ఆలయంతో భిక్కనూర్ గ్రామానికి దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ రెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా తిక్కనూరు మండల కేంద్రంలోనిశ్రీ సిద్ధ రామేశ్వర స్వామి) (స్వయంభు లింగ) మహా క్షేత్ర, ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ లు కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండల కేంద్రంలోని శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ గారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. సిద్ధరామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ గా, తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ గా అందే దయాకర్ రెడ్డి, డైరెక్టర్లుగా, సింగారపు నర్సమ్మ, నీలా అంజయ్య, అనుగు అమృత, సామ సంతోష్ రెడ్డి, పెంజర్ల ఈశ్వర్ రెడ్డి, ముత్తన్న ఒల్ల కిష్టయ్య, నాగర్తి రమేష్ రెడ్డి, గుడిసె నారాయణ, లింగి భాగయ్య, మోకాళ్ళ బాపురెడ్డి, చీకోటి ప్రభాకర్, అక్కు కార్తీక్, ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ భిక్కనూరు సిద్ధ రామేశ్వర ఆలయం చాలా పురాతన మైనది మరియు మహిమలు గల దేవాలయం. సిద్ధ రామేశ్వర ఆలయం ద్వారానే భిక్కనూరు గ్రామానికి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఈ ఆలయం నా నియోజకవర్గంలో ఉండడం నా అదృష్టం. నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన సిద్ధ రామేశ్వరుడు. ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని సిద్ధ రామేశ్వరుని కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని గుడి అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు. సిద్ధ రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొని స్వామివారి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. షబ్బీర్ అలీ ముస్లిం అయినా ఆలయాల అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటారు. సిద్ధ రామేశ్వరాలయం చాలా పురాతనమైనది మరియు మహిమలు గల ఈ ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, సుతారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజాగౌడ్ ,జనగామరాజు, బల్యాలసుదర్శన్, గోనె శ్రీనివాస్, దేవరాజ్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, లింగారెడ్డి, ఐరెని సందీప్, గంపప్రసాద్, నరసింహారెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి గుడుగుల శ్రీనివాస్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకాశ్‌నగర్‌లో అక్రమ మట్టి రవాణా..!

-పర్మిషన్ లేకుండా పట్టపగలే ట్రాక్టర్లలో ఏదేచ్ఛగా తోలుతున్నారు

తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా క్రైమ్ (అక్టోబర్ 22):



ఖమ్మం నగరంలోని ప్రకాశ్‌నగర్, శ్రీనివాస నగర్ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా బహిరంగంగా కొనసాగుతోంది . రాత్రి కాదు పట్టపగలే ప్రజల కళ్ళ ముందే ట్రాక్టర్ల లో మట్టిని తొలిపివేస్తున్నారు అని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులతో మాట్లాడి నపుడు తెలియదంటూ ఒకే వ్యక్తి పేరు చెప్పనిప్పటికీ, ప్రజలు చెబుతున్నది ఒక సమీకృత ఫలితం ు ప్రభావశీలుల సహాయంతో మరియు సముచిత అనుమతులు లేకుండా నిత్యం అనేక ట్రాక్టర్లు మట్టిని తీసుకెళు న్నాయి. అధికారులు డ్యూటీకి రాలేని సమయాన్ని లేదా సోఫ్ట్-స్పాట్‌ను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లు పాడైపోవడం, దుమ్ము కలుషితం ప్రజల జీవనశైలి దెబ్బతినింది ప్రకాశ్‌నగర్, శ్రీనివాస్‌నగర్ ప్రాంతాల్లో ప్రతిరోజూ ట్రాక్టర్ల రాకపోకలతో రోడ్లు ధ్వంసమైనట్టు మారుతున్నాయి. రోడ్లపై ఏర్పడిన గుంతలు, దుమ్ముతో కలుషిత వాతావరణం చిన్నపిల్లలు, వృద్ధులు మరియు రోగుల ఆరోగ్యంలో ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు అంటున్నారు “ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ట్రాక్టర్లు కంటిషన్ లేకుండా తిరుగుతున్నాయి. ఫిర్యాదులకు ప్రభావం లేదు. స్థానిక రహదారులు ప్రమాదకరంగా మారాయి.” అధికారుల నిర్లక్ష్యం పై మండిపాట్లు పలు ఫిర్యాదులు చేయబడినా సరే, స్థానికులు మైనింగ్ అధికారులు, పర్యావరణ శాఖ, మరియు పోలీసు అధికారుల నుంచి తగిన చర్యలు తీసుకోబడలేదనే ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వర్గాల ప్రకారం, స్థానిక ప్రభావశీలుల మద్దతుతోనే ఈ అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయనరు. ప్రదేశీయ పౌర సంస్థలు, సామాజిక కార్యకర్తలు మరియు నివాసులు కోరుతున్నది ు జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు తక్షణం స్వయంగా పరిశీలన చేసి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలి. లేకపోతే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తమవుతోంది. “రవాణా వెనుక ఎవరున్నారు?” బాధ్యత కలిసి క్లియర్ చేయాలి ప్రకాశ్‌నగర్, శ్రీనివాస్‌నగర్ పరిధిలో మట్టి రవాణా యెట్టి వస్తున్న వ్యవస్థ గురించి పూర్తి పరిశీలన అవసరమని పౌర సంఘాలు, స్థానికులు కోరుతున్నాయి. పారదర్శక విచారణ జరిపి మట్టిని తీసుకెళ్తున్న వాహనాలపై స్పందనాత్మక చర్యలు, సీజ్ మరియు శిక్షణ చర్యలు అవసరమని వారు సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షాన దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి







-అందోల్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి.

-చివరి గింజ ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.

-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.

సంగారెడ్డి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

రాష్ట్రం ప్రభుత్వం రైతు పక్షాన ఉంటుందిప్రభుత్వం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం అందోల్ మార్కెట్ యార్డ్ లో సంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల సంస్థ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు . రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు . దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. సంగారెడ్డి జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధర కు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యం పంటల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు . కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామన్నారు. వరి ధాన్యాన్ని సహకార సంఘాలు, ఐకెపి, డీసీఎంఎస్ లతో పాటు రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ల ( ఎఫ్ పి ఓ) ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికీ అవకాశం కల్పించి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు . అందోల్ నియోజక వర్గం లో ప్రతి గ్రామంలో చెరువు , కుంటలు ఉన్నాయన్నారు . 2005 - 06 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి సహకారం తో సింగూర్ కాల్వ ఇవ్వడం వల్ల 40 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు . నియోజక వర్గం లో వరి , పత్తి పంటలు అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారన్నారు. . జిల్లాలో సాగు నీటి వ్యవస్థ కు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్( రెవెన్యూ )మాధురి , అందోల్ ఆర్డీవో పాండు , రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మెహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ ఛైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు సురేందర్ గౌడ్ , చిట్టుబాబు , కళాలి రమేష్ గౌడ్ , పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు .

## సుబ్బంపేట గ్రామంలో ఘనంగా కొమరం భీమ్125వ జయంతి

-ఘనంగా జరుపుకున్న, తుడుం దెబ్బ. నాయకులు ముసలయ్యదొర,

సుబ్బంపేట,, (తెలంగాణ పత్రిక )జిల్లా స్టాపర్, అక్టోబర్ 22:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం,,, సుబంపేట, గ్రామంలో, కొమరం భీమ్, 125 వజయంతి,తుడుందెబ్బ సినీయర్ నాయకులు వాసం ముసలయ్య, నాయకత్వం లో జయంతి జరుపుకుంటున్నరు, ఈ సందర్భంగా ముసలయ్య మాట్లాడుతూ, ఆదివాసీ హక్కుల కోసం, మరియు అది వాసి భూమి కోసం, భుక్తి కోసం ఆయన నిరంతరం,పోరాటాము చేసిన. న మహా అధివాసి. బిడ్డ గా. గొప్ప పేరు పాఖ్యాతి సంపాదించి, వీరుడ ని. ఆయన ఆశయాలను, గుర్తించుకొని, ముందుకు సాగాల, ప్రతి ఆదివాసీ బిడ్డ ఎదగాలని, ఈ సందర్భంగా. మాట్లాడారు, ఈ కార్యక్రమం లొ, గ్రామ పెద్దలు,కంతి లక్ష్యయ్య, కకా మల్లేశ్వరావు, కుర్సం. రాంబాబు,కకా చంద్రావు,మీసాల నర్సింహారావు,కంది చందరావు, ఉద్యోగానాయకులుపోడెం శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**-అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం- బోయినిపల్లి ఎస్ ఐ రమాకాంత్**
**-అమరుల త్యాగఫలం వలనే మనం ఈరోజు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నాం**
**-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 22)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, బోయినిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఎస్ ఐ రమాకాంత్,తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన




కల్పించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి ఎస్ ఐ రమాకాంత్, మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, దానితో పాటు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తగిన చర్యల గురించి



విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థులు ఆసక్తి కరంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలాగే పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ మల్లేష్, హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, శ్రీనివాస్ రావు, రిసెప్షన్ కానిస్టేబుల్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఈ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ కార్యక్రమం

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 22:

కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ బోధన్ డివిజన్ లోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితము, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు ఈ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్ డాటా సైన్స్ ఫిజికల్ కంప్యూటింగ్ పైథాన్ వంటి కొత్త విషయాలను విద్యార్థులందరికీ అందించేటట్టుగా ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులందరికీ శాస్త్ర సాంకేతిక రంగంలో డిజిటల్ రంగంలో జ్ఞానాన్ని నిర్మించి వారి జీవనోపాధికి తోడ్పడేటట్లుగా తగు నైపుణ్యాలను ఇచ్చే విధంగా ఆరవ తరగతి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ డాటా సైన్స్ ఫిసికల్ కంప్యూటింగ్ అనే అంశాల




పైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ..... శిక్షణను తీసుకున్న ప్రతి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విద్యార్థిని విద్యార్థులకు అందించాలన్నారు విద్యార్థులకు అప్పుడే పూర్తి న్యాయం చేకూర్చిన వాళ్ళు అవుతామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నటువంటి ప్రాథమిక విషయాలను పరిచయం చేస్తూ విద్యార్థులకు ఆలోచనలకు పదును పెట్టే విధంగా తోడ్పాటు అందించాలని ఉపాధ్యాయులకు కోరారు. మానిటరింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ....



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ శాస్త్ర సాంకేతిక రంగంలో పురోగతిని సాధించాలని దానికి అనుగుణంగా డిజిటల్ శిక్షణ తరగతులను సద్విని చేసుకోవాలని పిల్లలందరికి భవిష్యత్తును ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడానికి ఉపాధ్యాయులందరూ తగిన విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు జిల్లా రిసోర్స్ పర్సన్స్ మధ్యల సాయిలు ప్రవీణ్ కుమార్ అరుణ్ కుమార్రప్రవీణ్ కుమార్ అరుణ్ కుమార్ రవికుమార్ జ్యోత్స్న స్నేహ వంశీ రుచిత రాములు వెంకటేశ్వర రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన సర్వారం రహదారులు, గుంటలు పడ్డ లక్ష్మీదేవి పల్లి , మంగపేట,రోడ్లు పట్టించుకోని ప్రభుత్వా అధికారులు

**-బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని ధ్వంసమైన రహదారులను తీరుతెన్నులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు కొత్తగూడెం నియోజక వర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు ఆదేశాల ఆ బి ఆర్ ఎస్,పార్టీ సుజాత నగర్ మండల నాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా సుజాత నగర్ మండల పరిధిలోని, సర్వారం, లక్ష్మీదేవి పల్లి , మంగపేట గ్రామాల్లో పాడైపోయిన రోడ్లకు తట్టెడు మట్టి రోడ్డు వెయ్యని అధికారులు చాలపెద్ద పెద్దగొయ్యి పడింది మార్గంలోని వద్ద ధ్వంసమైన ప్రధాన హదారులపై నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు



విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ , మాట్లాడుతూ.. సర్వారం గ్రామంలో ధ్వంసమై, గుంతలమయమై ప్రమాదభరితంగా ఉన్న రహదారులకు వెంటనే ఈ మరమ్మతులు చేయాలని లక్ష్మీదేవి పల్లి లో గుంతలు పడిపోయిన లో లెవెల్ వంతెన మరమ్మతులు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం( పి ఆర్ ) కార్యాలయాన్ని ముట్టడిస్తామని



బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ అధికారులకు డిమాండ్ చేశారు చేశారు, కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్, పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ లక్ష్మీదేవి పల్లి మాజీ సర్పంచ్ భానోత్ లక్ష్మణ్, మాలోత్ భీముడు , మాలోత్ రాందాస్ ,మాలోత్ కుమార్ , భానోతూ జమ్లా , బానోత్ నెహ్రూ, భూక్యా నీల , మాలోత్ మంగు , మాలో మాలో త్ అశోక్ బాబు, మాలోతు రూప్సింగ్ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

**-విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి**
**-జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ....**

నంగునూరు, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని అని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నంగునూరు మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 11 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన వృత్తి మరొకటి లేదని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి మంచి సేవ చేసే



విధంగా తయారు చేయాలన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని కాలానుగుణంగా కొత్త కొత్త అంశాలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వృత్యాంతర శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించాలని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో మెళకువలను విద్యార్థులకు ఎప్పటికప్పుడు తెలియజేసి వారి తెలివితేటలు పెంచే విధంగా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్క



ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు, సన్మానంతో ఉపాధ్యాయులకు మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జానయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు పార్థసారథి, మనీష్ కుమార్, జైపాల్ యాదవ్, హరికిషన్, బిక్షపతి, బాలకిషన్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**-రైతులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచన**



కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22:

దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం బెజ్జంకి మండలంలోని తోటపల్లి, ముత్తన్నపేట, కల్లేపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. తేమ,తరుగు పేరుతో కోతలు ఉండవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తేమ,తరుగు పేలిట భారీగా కోతలు విధించి రైతులకు నష్టం చేకూర్చారన్నారు. అలాంటి పరిస్థితి కాంగ్రెస్ పాలనలో లేదన్నారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన నిర్ణీత గడువులోగా రైతు ఖాతాల్లో చెల్లింపులు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. వరి ధాన్యానికి మద్దతు ధర పెంచడమే కాకుండా సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# దండుగుల పెద్ద రాజయ్య నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 22, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిది నాంపల్లి గ్రామం లో నిన్నటి రోజున దండుగుల పెద్ద రాజయ్య అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ప్రభుత్వ విపి ఆది శ్రీనివాస్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్ద రాజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకుఎంపిక

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

ఉమ్మడినల్గొండ జిల్లా అండర్ 14, అండర్ 17 పాఠశాల స్థాయి జూడో పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ నందు మంగళవారం నిర్వహించడం జరిగిందని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థిని కనుకు నిధి చందన జిల్లా లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఆర్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.



# తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక

బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను



అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్


# అయ్యప్ప స్వాములకు మెడికల్ కిట్లు వితరణ

-బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో.




కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 22:

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని లయన్స్ క్లబ్ కమిటీ అధ్యక్షులు సితాలే రమేష్ ఆధ్వర్యంలో బీర్కూర్ నుండి అయ్యప్ప స్వాములు సుమారుగా 1400 కిలోమీటర్ల దూరంలో ఉన్న కేరళలో శబరిమాల దర్శనానికి మహా పాదయాత్రగా బయలుదేరి వెళుతున్న అయ్యప్ప మాలదరణ స్వాములకు వారి ఆరోగ్యం పట్ల ఎలాంటి ఇబ్బందులు రావద్దని ముందు ఆలోచనతో సేవా భావం కలిగిన మంచి మనసున్న వ్యక్తిగా ఆయన ఆలోచించి అయ్యప్ప మాలాదరణ స్వాములకు కేరళ దైవదర్శనానికి బయలుదేరి వెళుతున్న అయ్యప్ప మాలధారణ స్వాములకు ఇమ్యూనిటి, నొప్పుల కొరకు వారు ఆరోగ్యంగా ఉండటానికి మెడికల్ కిట్లు మాలాదరణ స్వాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల గురుస్వామి సుధాకర్ యాదవ్, ఆయనతో పాటు లయన్స్ అధ్యక్షులు సితాలే రమేష్ , ట్రిజరర్ మేకల గాలయ్య జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్ సెట్ సీనియర్ లయన్స్ సేవాకులు మేకల విఠల్ వీరయ్య అయ్యప్ప స్వాములు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండలంలో 30 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన

-పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో మంత్రి సీతక్క 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని, 13.50 కోట్ల వ్యయం తో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తదానంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను జి పి ఓ లు పూల బోకే ఇచ్చి, శాలువా కప్పి చిరు సత్కారం చేశారు. తదానంతరం కొత్తగూడెం మండలం పొగుళ్ళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ లో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాద్ కేకన్ ఐపీఎస్, అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, కొత్తగూడెం మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా కార్యాలయాలపై దాడులు హేయమైన చర్య

-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ వలి

ఆత్మకూరు అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక):



నవతెలంగాణ నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమృత్ పథకంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

-పైపులైన్లు, భారీ నీటినిల్వ ట్యాంకుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోంది

-దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం

-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

-కొత్తగూడెంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన..అమృత్ పథకం నిర్మాణాలను పరిశీలన

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం : అమృత్ 2.0 పథకంతో కొత్తగూడెం పట్టణ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోందని, పథకం నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామవరం, సన్యాసి బస్తి, రైటర్ బస్తి, రేగళ్ల పైపులైన్, నాగయ్య గడ్డలో నిర్మిస్తున్న భారీ నీటినిల్వ ట్యాంక్ ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణాలను పర్యవేక్షించారు. పైప్ లైన్ల ఏర్పాటుతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పట్టణ త్రాగునీటి సమస్య పరిష్కారంకోసం అమృత్ పథకంలో రూ.124 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో సూర్యోదయ స్కూల్ రోడ్డులో, రామవరం నాగయ్యగడ్డ ఏరియాలో, పాతకొత్తగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లవద్ద భారీ నీటి ట్యాంకుల నిర్మాణం జరుగుతోందని, మోటార్లు, అదేవిధంగా ట్యాంకుల అనుసంధానంగా 160 కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. పట్టణం ప్రధాన రహదారులు, బస్తీల్లో పైపులైన్ల నిర్మాణంతో ధ్వంసమైన రోడ్లను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే పునర్నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు కంటితుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు తగిన ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. అనంతరం పాతరామచంద్ర కళాశాలల సమీపంలో అంబెద్కర్ భవన్ నిర్మాణానికి కూనంనేని శంకుస్థాపన చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, అధికారులు శ్రీనివాస్, రవికుమార్, నాగేంద్ర, రాంప్రసాద్, శ్రీకాంత్, ఉదయ్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, గోపికృష్ణ, పాటి మోహన్, జహీర్, పెయ్యల రంగారావు, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల నుండి కటింగ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తే లేబర్ ఆఫీసులో ఫిర్యాదు చేస్తాం

-టెలిఫోన్ బీడీ కంపెనీ టేకేదారులు కార్మికుల నుండి దోపిడి చేస్తున్న కూలి డబ్బులు తిరిగి ఇవ్వాలి

-బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముశం రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 22



బుధవారం రోజున బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో గల టెలిఫోన్ బీడీ కంపెనీ కార్మికులు లింగన్నపేటలో గల టెలిఫోన్ సెంటర్ మేనేజర్ కు బీడీ టేకేదారుల కార్మికుల చేస్తున్న దోపిడీని అరికట్టాలని వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు మోషం రమేష్ మాట్లాడుతూ టెలిఫోన్ కంపెనీ బీడీ యజమాన్యం కార్మికుల వద్ద నుండి ఎలాంటి కోతలు పేరుతో కటింగ్ ల పేరుతో ఒక్క రూపాయి కూడా కార్మికుల నుండి తీసుకోవడం లేదని అంటుంది కానీ వారి దగ్గర పనిచేసే టేకేదారులు మాత్రం అనేక రకాల పేర్లతో ప్రతి కార్మికుల వద్ద నుండి నేల నెల వెయ్యి రూపాయల నుండి 1500 వరకు కూలీ డబ్బులను దోపిడీ చేయడం జరుగుతుందని కార్మికులు వచ్చిన నెల వేతనంలో సగం వేతనం టేకేదారే తీసుకుంటున్నారు రెండు వేల బీడీల కూలి 530 రూపాయలు కార్మికులు పనిచేయకుంటే నెలకు 500 రూపాయల ఫైన్ బీడీలు రాసే కార్డు కి 100 ఇలా అనేక రకాల పేర్లతో దోపిడీ చేయడం జరుగుతుంది బీడీ కార్మికులు పనిచేసి కూడా ఫలితం లేకుండా పోతుంది ఇప్పటిదాకా కార్మికుల వద్ద నుండి దౌర్జన్యంగా వసూలు చేసిన డబ్బులను కంపెనీ యజమాని టేకేదాలనుండి వసూలు చేసి కార్మికులకు తిరిగి ఇప్పించాలని అదేవిధంగా ఇకముందు. టెలిఫోన్ టేకి దారులు ఒక్క రూపాయి కూడా కార్మికుల వద్ద నుండి వసూలు చేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కంపెనీ యజమాన్యంపై లేబర్ కమిషనర్ వద్ద ఫిర్యాదు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం పద్మ . ప్రజాసంఘాల నాయకులు వీర్నపల్లి మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్ బీడీ కార్మికనాయకులు లాస్య, సులోచన,అఖిల,సోని తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన స్థానికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

-అమీన్పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా - వినతిపత్రం సమర్పణ

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మండలంలోని అర్హులైన స్థానిక పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అమీన్పూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ, "అమీన్పూర్ మండలం పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇక్కడ వేలాదిమంది అసంఘటిత కార్మికులు అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. వీరిలో భవన నిర్మాణ కార్మికులు, ఆటో, ట్రాక్టర్, ప్రైవేట్ బస్సు డ్రైవర్లు, గృహ సహాయకులు, మట్టి పని చేసే వారు, ప్రైవేట్ పాఠశాలలు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్‌లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. చాలీచాలని జీతాలతో వీరు జీవనం సాగిస్తూ సొంత ఇల్లు కట్టుకునే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు" అన్నారు. అతను కొనసాగిస్తూ, "గత ప్రభుత్వం కాలంలోనూ, ప్రస్తుత ప్రభుత్వం కాలంలోనూ అనేక మంది అర్హులు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు సమర్పించారు. అమీన్పూర్ మున్సిపాలిటీలో దాదాపు 5 వేల ఇండ్లు నిర్మాణం పూర్తయినా, స్థానికులకు ఒక్క ఇల్లుకూడా కేటాయించలేదు" అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు అర్హులైన స్థానిక పేదలకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు, జిలాని, సునీత, పద్మావతి, మల్లేశ్వరి, సుజాత, లావణ్య, యాదయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుతీరిన ఆలయ పునర్నిర్మాణ కమిటీ

భిక్నూర్, అక్టోబర్ 22 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



బిక్కనూరు మండల కేంద్రంలోని శ్రీ సిద్ధ రామేశ్వరస్వామి స్వయంబూ లింగ మహా క్షేత్రం ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆలయ ఆవరణలో ఘనంగా జరిగింది. ఇట్టి మహోన్నత కార్యక్రమానికి మైనారిటీ సంక్షేమాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కమిటీ వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ రావడం జరిగింది. పాలకవర్గం కమిటీలో కమిటీ చైర్మన్ గా తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ గా అందె దయాకర్ రెడ్డి, డైరెక్టర్లుగా సింగారపు నరసమ్మ, నీల అంజయ్య, అమృత, సంతోష్ రెడ్డి, కార్తీక్, ఈశ్వర్ రెడ్డి, కిష్టయ్య, రమేష్ రెడ్డి, నారాయణ, బాగయ్య, బాపురెడ్డి, చీకోటి ప్రభాకర్ గార్లు ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల సౌకర్యం కోసం సౌచాలయాలు ఇతర సౌకర్య నిమిత్తం ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు తక్షణమే మంజూరు చేస్తున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు, మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతు చాలా పవిత్రమైన స్థలం దేవాలయం మన కామారెడ్డి జిల్లాలో ఉండడం చాలా సంతోషకరం ఈ దేవాలయానికి గతంలో అనగా 1992లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టిన ఘనత మాది అని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ సందర్భంగా ఈ గుడిపై నాకున్న ప్రేమతో భక్తుల కోరిక మేరకు దేవాలయ ప్రాంగణంలో సిసి రోడ్డు కు మండల నాయకుల కోరిక మేరకు గత మార్చి నెలలో 20 లక్షల రూపాయలు సీసీ రోడ్లకు మంజూరు చేసి పనులు కూడా పూర్తి చేసామని ఈ సందర్భంగా గుర్తు చేశారు, భక్తుల సౌకర్యం కోసం సౌచాలయాలు గదుల నిర్మాణం ఇతర కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వం తరపున పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు, దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత నూతన కమిటీ తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కమిటీ దేవల అభివృద్ధికి పాటుపడుతూ భక్తుల కావలసిన సౌకర్యాలు నిమిత్తం గదులు ఇతర సౌకర్యాలకు కోసం నిధులు మంజూరు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మంజూరు తీసుకొచ్చి బాధ్యత నేను పూర్తిగా తీసుకుంటున్నాను అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్,దేవాల అభివృద్ధికి తనవంతుగా ఎల్లవేళ కృషి చేస్తున్న స్థానికులు సీనియర్ అడ్వకేట్ పెద్దబచ్చగారి రామ్ రెడ్డి, సిద్ధగిరి సదాశివ మహంత్, మాజీ డిసిసి చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ డిసిసి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, మాజీ సర్పంచ్ పెద్ద బచ్చగారి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు నాయకులు, భక్తులు, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రోజా రెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ కార్య నిర్వాణ అధికారి మహేష్ గౌడ్, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 25న పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**– రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్**

**చిట్యాల, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక) :**

ఈనెల 25న జనగాం జిల్లాలో నిర్వహించే పత్తి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జయశంకర్ జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి దిగుమతుపై ఉన్న11% సుంకాన్ని కొనసాగించాలి, సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి.పత్తి కొనుగోలు బాధ్యతనుండి తప్పించుకోవడానికే ధరల వ్యత్యాస పథకం. పత్తి క్వింటాలుకు రూ.10,075 ధరను నిర్ణయించాలి.పత్తి క్వింటాల్కు రూ. 475. బోనస్ చెల్లించాలి. రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరుతున్నాను.భారతదేశంలో 272 లక్షల ఎకరాలలో పత్తి సాగవుతున్నది. మన తెలంగాణ రాష్ట్రంలో 45,94,685 ఎకరాలల్లో పత్తి సాగు చేస్తున్నారు, ఈ వర్షాబావ పరిస్థితులు వల్ల ఖాతా పూత దెబ్బతిన్నది. ఎకరానికి




15 క్వింటాలు రావలసిన పత్తి 6–7 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.7,710 గా నిర్ణయించింది. కానీ నేటికీ కాటాను కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. పత్తి దిగుమతి సుంకాన్ని 11 శాతం కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయడం వలన ప్రైవేటు వ్యాపారస్తులకు రూ.6,000 ల నుండి రూ6,800 ధరకు అమ్ముతున్నారు. క్వింటాల్ పత్తికి రూ.475 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. జిన్నింగ్ చేసి అధిక ధరలకు తిరిగి సిసిఐ కి అమ్ముతూ లాభాలు గడిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారుల లాభాలను అరికట్టడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జిమ్మింగ్ మిల్లులకు రైతులేనే రవాణా చేయించడం పట్టి తెచ్చిన బస్తాలకు కనీసం డబ్బులు ఇవ్వడం లేదు. శాంపిల్స్ పేరున పెద్ద ఎత్తున దోపిడీ జరగడంతో పాటు మార్కెట్లో నిర్ణయించిన ధర తరువాత కాంటా వేసేటప్పుడు మళ్లీ ధరను తగ్గిస్తున్నారు. ఏ రోజు డబ్బులు ఆరోజు చెల్లింపుకు అడిగిన రైతులకు అదనంగా కమిషన్ తీసుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు కొనుగోలు దారులు అర్థిదారులు ఏకమై మోసం చేస్తున్నారు. కనీసం మద్దతు ధర రాక అప్పుల భారం పెరగడంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట పట్టణంలోని 7 వార్డులోని కాంగ్రెస్ పార్టీ హబీబ్ మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో వందమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన హబీబ్ అతనితో పాటు బీఆర్ఎస్ పార్టీలోకి వందమంది కాంగ్రెస్ కార్యకర్తలకు స్వాగతం పలికారు. స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ ఇల్లు కట్టుకుంటే డబ్బులు అడుగుతు, వార్డ్ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడు అని చెప్పారు. సిద్దిపేట ఒకప్పుడు చిన్న చిన్న సంధులు.. గల్లీలలో పందులు ఉండేవని... నేడు పరిశుభ్రత గల గల్లీలు.. చాలా



విశాలంగా వీధిలుగా చేసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పింఛన్ రూ.4000 ఇస్తా అని మాట తప్పిందన్నారు. కెసిఆర్ రూ.200 పెన్షన్ ను రూ. 2వేలు చేస్తానని చెప్పి అన్నాడు చేసి మాట నిలబెట్టికున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు మహాలక్ష్మి కింద 2500 ఇస్తా అన్నది.. తులం బంగారం ఇస్తామని మాట తప్పిందని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రిలో



కేసీఆర్ కిట్టు కూడా ఇవ్వడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేటను దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. రాబోయే రోజుల్లో సిద్దిపేట మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. సిద్దిపేటలో మంచి నీళ్లకు శాశ్వత పరిష్కారం చేశామని చెప్పారు. మళ్ళీ కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

# కాంగ్రెస్ పార్టీలో యువతకే బంగారు భవిష్యత్తు

**-టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**-టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూర్ అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక):**

కాంగ్రెస్ పార్టీలో యువతకే పెద్దపీట వేస్తుంది పార్టీ కోసం పనిచేసే యువతకే బంగారు భవిష్యత్తు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు గడ్డం విష్ణువర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ను



అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కష్టపడి పనిచేసే యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని అది గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంబి మోగిస్తుందని యువత అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. అలాగే యూత్ కాంగ్రెస్ నేతలకు కూడా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భరోసానిచ్చారు.

# దోమకొండలో జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలు

**కామారెడ్డి ,అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డిజిల్లా స్థాయి ఆర్చరీ పోటీలను బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా దోమకొండ ఎస్సై స్రవంతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఆర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల గౌడ్, కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోవడంలను సమానంగా తీసుకోవాలని జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో సైతం ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన ఆర్చరీ అండర్ 14 ఇండియన్ రౌండ్ బాలుర విభాగంలో భువన్, ప్రణీత్, అంకుల్, అండర్ 14 బాలికల విభాగంలో లాస్య, స్నేహ, రమ్య, అండర్ 17 బాలుర



విభాగంలో శ్రీశాంత్, రేహాన్,రామ్ చరణ్, బాలికలు విభాగంలో ప్రీతి, శ్రీవర్ధన, సహస్ర, అండర్ టెన్ విభాగంలో వర్షిత, అండర్ 19 బాలుర విభాగంలో రాజేందర్, దీక్షిత్, రిత్విక్, బాలికల విభాగంలో అమూల్య, సుమిత్ర, అశ్విని, రికరు అండర్ 14 బాలుర విభాగంలో రుత్విక్, స్నేహిత్, బాలికల విభాగంలో వర్షిని, నక్షత్ర, సైనిక, అండర్ 17 విభాగంలో ఇందు, సుమంత్, కాంపౌండ్ విభాగంలో కృష్ణ సాయి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు



ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీ ఎఫ్ సెక్రెటరీ హీరోలాల్, దోమకొండ ట్రస్ట్ మేనేజర్ బాబ్జి, పీఈటి నరసింహారెడ్డి, ఆర్చరీ అసోసియేషన్ ట్రెజరర్ గంగాధర్, సెక్రెటరీ కదిరి మోహన్ రెడ్డి, మెంబర్ పిన్నం రామచంద్రం, జిల్లాలోని ఆస్టరి కోచ్ లు పీఈటీలు పాల్గొన్నారు.ఈ పోటీలకు సహాయ సహకారాలు అంది అనిల్ కామినేని గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ

**బాలింతలకు,పిల్లలకు, పోషకాహారం పక్కగా అందించాలి.**

**బోయినపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 22)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోదురుపాక గ్రామం లోని అంగన్వాడీ లను జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం, మండలంలోని కొదురుపాక సెక్టార్ లోని వెంకట్రావుపల్లి అంగన్వాడీ కేంద్రంలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడున్న పిల్లల యొక్క పూర్వ ప్రాథమిక విద్య స్థాయిలను పరిశీలించి. అలాగే గర్భిణీలకు బాలింతలకు ఇస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు ఆహార పదార్థాలను సరైన మోతాదులో మంచి నాణ్యతతో కూడినవి వడ్డించాలని సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ప్రతిరోజు పాలు గుడ్లు పప్పు ఆకుకూరలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట లోని రెండు అంగన్వాడి లను కూడా



పరిశీలించారు.అక్కడ పరిస్థితుల పట్ల ఆసంతృప్తి వ్య క్తం చేశారు. సమయపాలన పాటించాలని, సేవలు మెరుగుపరచాలని సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**దుబ్బాక, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):**

తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ పరిశీలించారు. అందరూ సమయానికి వస్తున్నారా ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సరిపడినన్ని మందులు, ల్యాబ్ లో పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయుష్ కేంద్రంలో యునాని వైద్యం సేవలు పిఎచ్ సి పరిధిలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని యునాని వైద్యురాలిని ఆదేశించారు. మధ్య వయస్సు, వృద్ధులకు యునాని వైద్యం చాలా శ్రేష్టమైనదని తెలిపారు. కలెక్టర్ తనకి కాలి మడమ నొప్పి వస్తుందని యునాని వైద్యురాలికి తెలపగా హబ్బే జోగ్రజ్ గోగుల్ మాత్రలు రోజు రెండు చొప్పున ఉదయం సాయంత్రం కొంచెం వేడి నీటితో వేసుకుంటే తగ్గుతుందని యునాని వైద్యురాలు కలెక్టర్ కి తెలిపారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రాని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.



**రాయికల్ అక్టోబర్ 22(తెలంగాణ ప్రతిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కమిషనర్ మనోహర్ ,ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,నాయకులు కోల శ్రీనివాస్ ,రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గన్నె రాజిరెడ్డి, మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు



**పినపాక, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్డు నందు ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు జరిగాయి జల్.జంగిల్.జమీన్. అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం నిజాం నిరంకుశత్వాన్ని ధిక్కరించి అలుపెరగని పోరాటం చేసి వీర మరణం పొందిన ఆదివాసి ముద్దుబిడ్డ గోండు బొబ్బిలి కొమరం భీమ్ జయంతి సందర్భంగా. జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నుండి ఇవే మా ఘన నివాళులు.ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం, ఆదివాసి అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు స్ఫూర్తి ప్రదాతగా జీవితాన్ని అర్పించిన ఆయన వీరత్వం నేటి ఆదివాసీ బావితరాలకు స్ఫూర్తిదాయకం ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గొగ్గల ఆర్కే దొర పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, సనప భరత్, తోలెం అర్జున్, మలకం విశ్వనాథం, కొర్స వినోద్, ఎల్లబోయిన జనార్ధన్, మైపతి వెంకటనారాయణ, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే పోలీస్ వ్యవస్థ పై అవగాహన అవసరం

**-ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్**



ముధోల్: 22అక్టోబర్(తెలంగాణ పత్రిక)

విద్యార్థి దశనుండే పోలీస్ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా పోలీస్.. మీ పోలీసులు అందిస్తున్న సేవలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకోవాలని అన్నారు. సమాజంలో పోలీసులు అందిస్తుంది సేవలు గురించి వివరించారు. మహిళల రక్షణకు ప్రత్యేకంగా షీ టీం ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ, పనితీరు పై వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది .ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివాసీ విప్లవ పోరాట జ్వాలా కొమరాం బిమ్



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక

మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలుజల్ జంగల్ జమీన్ అని నినాదించిన ఆదివాసి గిరిజనుల హక్కులకై పోరాడిన కొమురం భీమ్ మనందరికీ ఆదర్శం అని రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్ మాదిగ అన్నారు.ఆ రోజుల్లోనే నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా ఆదివాసి గిరిజనులందరినీ ఏకం చేసి గొరిల్లా యుద్ధం ప్రకటించి నీరు,అడవి, భూమి మాకే సొంతం అని నినాదించి సఫలీకృతమయ్యాడు.నిజాం రాజు అయినా అసిఫ్ జాహీ రాజవంశంకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప ఆదివాసి నాయకుడని కొమురం భీముని కొనియాడారు అట్లాంటి ఉద్యమకారుడు మన ఆదిలాబాద్ జిల్లాలో జన్మించడం గర్వకారణమని అదే విధంగా ఆ మహా ఉద్యమకారుని పేరును ఒక జిల్లాకు పెట్టడం జరిగిందని నేటి తరం ఉద్యమలకు మరియు భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిగా నిలిచారు అని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకే ప్రభాకర్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమం లో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కత్తి విష్ణు, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శివ,జిల్లా ఉపాధ్యక్షులు కుందూరి రాజేందర్, మామడ మండల అధ్యక్షుడు చిట్యాల వినోద్, ఈరవత్రి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన బోయిని రాజయ్య తండ్రి నర్సయ్య వయసు 51 అను అతను మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన ట్రాక్టర్ నంబర్ టీఎస్ 23 7081 ట్రైలర్ నెంబర్ టీఎస్ 23 ఎఫ్ 1502 లో మంగళవారం రోజున మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇసుక నింపుకొని గజ సింగవరం గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా పెట్రోలింగ్ చేస్తున్న మా సిబ్బంది పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి ఇసుక ట్రాక్టర్ ని సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తుడైన ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్ అయిన బోయిని రాజయ్య ను రిమాండ్ కు తరలించామని గంభీరావుపేట ఎస్సై పి. అనిల్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# శరవేగంగా బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు

**-త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు..**

**-రహదారి విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం..**

**-45 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ..**

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించాలన్న లక్ష్యంతో చందానగర్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి బంధం కొమ్ము మీదుగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు 45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న 150 అడుగుల రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తి చేసి



ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బంధం కొమ్ము పరిధిలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న రహదారి విస్తరణ పనుల అంశంలో సమస్యలు ఎదురైన వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, నీటిపారుదల శాఖ డి ఈ రామస్వామి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలులో కార్యదర్శులు స్పీడు పెంచాలి

**-ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

కామారెడ్డి, అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో అందరు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సంబంధిత పంచాయితీ కార్యదర్శి లను ఆదేశించడం జరిగింది ఉపాధి హామీ పథకం ద్వారా రెండవ విడత లో మంజూరు అయినవారికి ఇళ్లు నిరించునప్పుడు 90 రోజులు పని కలిపించాలి లేబర్



పని చేసిన వారికి కూలీ ఇవ్వాలని ఇట్టి విషయం సంబంధిత లబ్ధిదారునికి తెలియజేయాలి మంజూరు అయినవారికి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే ఎస్ హెచ్ జి గ్రూపు ద్వారా లోను ఇప్పించాలని తెలియజేదాం జరిగింది గ్రామములో తాగునీటి సమస్య లేకుండా పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించడం జరిగింది ఇట్టి సమావేశంలో అందరు పంచాయితీ కార్యదశులు మరియు ఉపాధి హామీ సిబ్బంది హాజరైనారు.

# గోవిందారం-సూరంపేట గ్రామాల సరిహద్దుల నిర్ణయం

**-గత ప్రభుత్వ హయాంలో గోవిందారం రెవెన్యూ భూమిని ఫారెస్ట్ వారికి అప్పగించే ప్రయత్నం**

భీమారం తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చొరవతో గోవిందారం గ్రామ సమస్యలు పరిష్కారం మంగళవారం గోవిందారం విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని కలిసి పలు సమస్యలపై విన్నవించగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆ సమస్యలపై సంబంధిత అధికారులకు తక్షణమే సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు..అందులో ముఖ్యంగా గోవిందారం రెవెన్యూ భూమిని ఫారెస్ట్‌కు అప్పగించడం గోవిందారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సుమారు 30 ఎకరాల భూమిని అడవి ప్రాంతానికి (ఫారెస్ట్) అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గోవిందారం-సూరంపేట సరిహద్దు వివాదం గోవిందారం, సూరంపేట గ్రామాల సరిహద్దులను నిర్ణయించాలని కోరారు. ఎమ్మెల్యే తక్షణ స్పందన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ విన్నపంపై వెంటనే స్పందించి, సంబంధిత ఆర్డీఓ (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్) మరియు



డీఎఫ్ఓ (డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్) లతో మాట్లాడి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య పరిష్కారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, బుధవారం సంబంధిత అధికారులు గోవిందారం గ్రామానికి వచ్చి సమస్యలను పరిష్కరించారు: గోవిందారం, సూరంపేట అటవీ ప్రాంత సరిహద్దులను నిర్ణయించి, అంపుడు పోచమ్మ వద్ద గ్రామ పెద్దమనుషులు, గ్రామస్తుల సమక్షంలో స్వాగత బోర్డును ఏర్పాటు చేశారు. భూమిని రెవెన్యూగానే ఉంచుట: గోవిందారం గ్రామ శివారులోని పందిగుట్ట సమీపంలోని సుమారు 30 ఎకరాల భూమిని ఫారెస్ట్ కు ఇవ్వకుండా, రెవెన్యూ భూమిగానే ఉంచుతామని ఆర్డీఓ గారు గ్రామస్తుల సమక్షంలో స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి, గోవిందారంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు గ్రామ పెద్దమనుషులు, గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దుండిగల్‌లో ప్రభుత్వ భూములపై అక్రమార్కుల రాజ్యం



**-అధికారులు నిద్రపోతే కబ్జాదారులు భవంతులు కడుతున్నారు**

**-సర్వే నం.120లో ప్రభుత్వ స్థలాలపై తక్షణ సర్వే చేసి నిజాలు బయటపెట్టాలి**

**-అక్రమ కట్టడాలను శాశ్వతంగా కూల్చి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి .**

**-నిర్లక్ష్యం చేసిన అధికారులపైనా విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22:

దుండిగల్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములపై బహిరంగంగా సాగుతున్న ఆక్రమణలు అధికార యంత్రాంగంపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సర్వే నంబర్ 120 పరిధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసుకుని, పిల్లర్లను వేసి బహిరంగంగా భవంతులు నిర్మిస్తున్న దృశ్యాలు ఇప్పుడు ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి.

స్థానికులు చెబుతున్న మాటల్లో ఒకే ఆవేధన "అధికారులు కళ్ళమూసుకుని ఉండగా కబ్జాదారులు ఇష్టానుసారంగా భవంతులు నిర్మిస్తున్నారు." ఒకసారి మున్సిపల్ అధికారులు వచ్చి నిర్మాణాలను కూల్చినా, కొద్ది రోజులకే అదే స్థలంలో మరింత బలంగా తిరిగి నిర్మాణం జరుగుతోందంటే ు దీని వెనుక ఎవరున్నారన్నది పెద్ద ప్రశ్నగా మారింది.

**చట్టాలే లేవన్నట్టుగా సర్వేనెంబర్ 120 లో ప్రభుత్వ భూముల దోపిడీ**

దుండిగల్ పరిధిలోని సర్వే నంబర్ 120 ఈ ప్రాంతం ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో స్పష్టంగా ఉండగా, అక్కడ ఇప్పుడు బహిరంగంగా పిల్లర్లతో నిర్మాణాలు, రాత్రికి రాత్రే రూములు ఏర్పడుతున్నాయి. "మున్సిపల్ అధికారులు ఒకసారి చూసి వెళ్తే సరిపోతుంది, ఏం జరుగుతోందో వారికి స్పష్టంగా కనబడుతుంది. అయినా ఎవరు కదిలేవారు కాదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతం భవిష్యత్‌లో ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులు, పబ్లిక్ సదుపాయాల కోసం ఉంచబడినదని చెప్పినా, కబ్జాదారులు దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంలా మార్చేస్తున్నారు. ఇది చట్టపరంగా అదుపు చెయ్యకపోతే, ప్రభుత్వ ఆస్తులే నాశనం అవుతాయని పలువురు హెచ్చరిస్తున్నారు.

**డెమోలిషన్ డ్రామా ప్రజల్లో ఆగ్రహం**

కొద్ది నెలల క్రితం మున్సిపల్ అధికారులు



డెమోలిషన్ డ్రైవ్ నిర్వహించి కొన్ని అడ్డంకులను కూల్చారు. కానీ కొద్దిరోజుల్లోనే కబ్జాదారులు రాత్రికి రాత్రే తిరిగి పిల్లర్లను నిర్మించి, కొత్త నిర్మాణాలు మొదలుపెట్టారు. "ఇది డెమోలిషన్ కాదు, డ్రామా!" అని స్థానికుల నుంచి వస్తున్న ఆరోపణలు.

ఒక్కసారి కూల్చిన నిర్మాణం మళ్లీ తిరిగి నిలబడితే అది అధికారుల నిర్లక్ష్యమా, లేక మౌన సహకారమా అన్న ప్రశ్న తారసపడుతోంది.

ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కూడా క్రిమినల్ కేసులు వేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దళితుల భూములు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

-కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

-నాకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేసిన ఓస్కుల అరుణ,నాగరాజ్ను

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( అక్టోబర్ 22)



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోఎస్సీ కాలనీకి చెందిన ఓసుకుల అరుణ %ఖ/శీ% ఆనందం కమలాపూర్ నివాసురాలు తనా భర్తకు వంశపార్యపరంగా సంక్రమించిన భూమి కమలాపూర్ శివారులో ఊరకుంట కింద సర్వే నెంబర్ 35 లో 70 సంవత్సరాలుగా 8 గుంటల భూమి సంక్రమిస్తూ యాజమాన్య హక్కులు కలిగి ఉన్నాప్పటికీ కమలాపూర్ గ్రామానికి చెందిన పచ్చిమట్ల సుధాకర్, తన భార్య సునీత మరియు ఇతరుల భూమి మరియు ఇండ్లు 34 సర్వేనెంబర్ 27 సర్వేనెంబర్ ఇవి ప్రభుత్వ సంబంధించిన భూములు అందువల్ల కమలాపూర్ పరకాల ప్రధాన రహదారి విస్తరించగానే 34 సర్వేనెంబర్ కు ఆనుకొని వెనక ఉన్న 35 సర్వే నెంబర్ లోని మా యొక్క వారసత్వ భూమిలోకి దొంగ ఇంటి నంబర్లతో పట్టా చేసుకొని వాస్తవంగా ఇండ్లు 34 మరియు 27 నంబర్లలో ఉన్నప్పటికీ ఇప్పుడు 35 సర్వే నెంబర్లోకి వచ్చి తమ భూమి నీ అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారు అని ఓసుకుల అరుణ వాపోయారు. ఈ వివాదం కోర్టు లో కేసు పెండింగ్లో ఉంది అయినా ఎలాంటి గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండానే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు అని ప్రజావాణిలో మరియు మండల ఎంపీ ఓ కూడా నిర్మాణాలు ఆపుమని ఫిర్యాదు చేసినా కానీ ఎలాంటి పరిష్కారం చూపలేదు.సోమవారం రోజునా భూమి చదును చేస్తుండగా పచ్చిమట్ల సునీత అక్కడికి వచ్చి చెప్పుతో నాపై దాడి చేసి అసభ్య పదజాలంతో చెప్పుకోలేని మాటలతో తమను అవమానపరిచిందిఅని పోలీసులకు వీడియో రూపంలో తాను మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళలని చూడకుండా భయభ్రాంతులకు గురిచేసి చెప్పుతో దాడి చేసిందని పోలీసులకు ఫిర్యాదు కూడా ఇవ్వడం జరిగిందాని వారి రిజిస్ట్రేషన్ భూమికి ఓసుకుల అరుణ నాగరాజు వంశపార్యపరంగా సంక్రమించిన ఆస్తికి ఎలాంటి హక్కు లేదు. పైగా వాళ్ల నెంబర్లు 27, 34 సర్వే నెంబర్లు ఈ నంబర్లు ఇప్పటికి కూడా అనగా 27 సర్వే నెంబరు ప్రభుత్వ భూమి మరియు 34 సర్వేనెంబర్ నౌకరి ఇనామ పూర్తిగా కూడా ఇవి నిషేధిత భూ జాబితాలో ఉన్న భూములు అందువల్ల ఆ నంబర్లో రిజిస్ట్రేషన్ కావు కాబట్టి అక్రమంగా 35 సర్వే నెంబర్లకి చోచ్చుకొని వచ్చి మపై నా కొడుకును బెదిరింపులకు గురి చేస్తూ దాడులకు పాల్పడుతున్నారుఅని ఇట్టి విషయమై కోర్టులో కేసులు వేసినప్పటికీ అక్రమ కట్టడాలు మాత్రం ఆపడం లేదు. పచ్చిమట్ల సుధాకర్, లింగయ్య, కొలిపాక శంకర్, వెంకటేశ్వర్లు, బిక్షపతి, బోల్ల శ్రీనివాస్ మరి కొంతమంది వ్యక్తులు తమపై దౌర్జన్యం చేస్తున్నారని దళితుల భూమిని కాజేసి దండుకోవాలని చూస్తున్నారని వీరిపై చట్టపరమైన విచారణ జరపాల్సిన ఎంపీవో మాత్రం పట్టించుకోవడంలేదని పర్మిషన్ ఇవ్వకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పర్మిషన్ లేని నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించినజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

-మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

-కష్టపడి చదివి పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలి

కామారెడ్డి, అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత అయ్యేలా సన్నద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు . అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆన్నారు 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తయిందని , తదితర ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల చేత బోర్డు పై ఉన్న పదాలను చదివించారు. విద్యార్థులు అందరూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు అనంతరం (మధ్యాహ్న భోజనం) ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ, నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి ఆహారం అందించాలని, వంట చేసేటప్పుడు,వడ్డించేటప్పుడు శుభ్రత పాటించాలని ఆన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదే విధంగా స్లాబ్ పై పేరుకుపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పేర్కొన్నారు కలెక్టర్ వెంట డీఈవో రాజు, ఎంఈఓరామస్వ ఎమ్మార్వోశ్వేత ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ , ఎంపీ ఓ సవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరించిన తాసిల్దార్ ప్రభుదాస్

-పెద్ద మనస్సుతో విలువైన భూమిని జనం కోసం ఇచ్చిన భూ దాత గంగారం

-అభినందించిన అధికారులు గ్రామస్తులు

నార్సింగి అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక





మెదక్ జిల్లా నార్సింగి మండలంలో రైల్వే అధికారులు పట్టాదారు రైతు మధ్య పేచీ తో నిలిచిన రహదారి పనులు ఇంచార్జి తహశీల్దార్ ప్రభుదాస్ చొరవ తో పునఃప్రారంభం అయ్యాయి. మండల పరిధి లోని శంకాపూర్ నుంచి ఖాజాపూర్ వెళ్లే దారిలో రైల్వే గేట్ వద్ద వాహనాల అండర్ పాస్ కోసం నిర్మాణ జరుగుతుంది.అయితే అండర్ పాస్ రోడ్డు కోసం రైల్వే నిబంధనల ప్రకారం 42 ఫీట్ల రోడ్డు నిర్మించాలి.కానీ అక్కడ రైల్వే కు 32 ఫీట్ల రోడ్డు స్థలం మాత్రమే ఉంది.రోడ్డును వెడల్పు చేయాలంటే గంగారాం కు చెందిన పట్టా భూమి లో నుంచి వెడల్పు చేయాల్సి ఉండగా అందుకు గంగారాం ఒప్పుకోలేదు. దాంతో అండర్ పాస్ రోడ్డు పనులు నిలిచిపోయాయి.రైల్వే అధికారులు ఈ విషయమై కలెక్టర్,రెవెన్యూ అధికారుల కు ఫిర్యాదు చేసారు.ఫిర్యాదు విషయాన్ని తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి స్థానిక ఇంచార్జి తహశీల్దార్ ప్రభుదాస్ తెలిపి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం తహశీల్దార్ ప్రభుదాస్,ఏఈ పీఆర్ అభినవ్,రైల్వే అధికారులతో పాటు శంకాపూర్ చేరుకుని సంభందిత పట్టాదారు రైతు గంగారాం తో సంప్రదించి చర్చించారు.రైల్వే నిబంధనల ప్రకారం రోడ్డు 42 ఫీట్లు చేస్తే భవిష్యత్తులో అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ప్రజావసరాల దృష్ట్యా పెద్ద మనస్సుతో కావలసిన భూమిని అప్పగించాలని కోరారు.రోడ్డు నిర్మాణానికి కావలసిన భూమిని ఇస్తే ప్రజలలో చిరకాలం నిలిచి పోతారని పర్యవసానంగా భవిష్యత్తు లో ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.గంగారాం ప్రజావసరాల కోసం తాను రోడ్డుకు కావలసిన భూమిని ఇస్తానని ఒప్పుకున్నారని నిర్మాణ పనులు త్వరలోనే మొదలవుతాయని ప్రభుదాస్ తెలిపారు.తన విలువైన భూమిని జనం కోసం ఇచ్చిన భూ దాత గంగారం ను అధికారులు,ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# అవినీతి ఆర్టిఏ చెక్పోస్టుల ఎత్తివేత

-ప్రభుత్వం నిర్ణయం

కామారెడ్డి, అక్టోబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్రంలోఅవినీతికి కేరాఫ్గా మారిన ఆర్టీఏ చెక్పోస్టులను తొలగిస్తూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రవాణాశాఖ కమిషనర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని పొందుర్తి , సలాబత్ పూర్ చెక్ పోస్టులను అధికారులు తొలగించారు. చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు, బోర్డులు తొలగించారు. అలాగే కార్యాలయంలోని ఫర్నిచర్, కంప్యూటర్లు ఇతర సామగ్రిని తరలించారు. జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా బారికేడ్లను తొలగించారు. ఇకపై ఆర్టీఏ సేవలు ఆన్లైన్ www.transport .telangana.govin ద్వారా అందించ నున్నారు. ఏసీబీ దాడుల నేపథ్యంలో జిల్లాలో ఇటీవల ఆర్టీఏ చెక్ పోస్టులపై ఏసీబీ దృష్టి సారించింది. ప్రైవేట్ ఏజెంట్లను నియమించుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. దాంతో జూన్ 26న సలాబత్పూర్ చెక్ పోస్టుపై ఏసీబీ దాడుల్లో రూ.1.81 లక్షలు సీజ్ చేశారు. జులై 16న పొందుర్తి చెక్ పోస్టుపై చేసిన దాడిలో రూ.52 వేలు అధికారులు సీజ్ చేశారు. అలాగే ఈనెల 19న సలాబత్ పూర్, పొందుర్తి చెక్ పోస్టులపై ఏకకాలంలో అర్ధరాత్రి తర్వాత అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేపట్టగా రెండు చెక్ పోస్టులలో రూ.87వేలు సీజ్ అయ్యాయి. దాంతో ఎన్ని దాడులు చేసినా చెక్ పోస్టులలో అక్రమ వసూళ్లు ఆగవని గుర్తించిన ప్రభుత్వం ఎట్టకేలకు చెక్ పోస్టులను ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది.

# గుంతలో పడ్డ కుక్క పిల్లల్ని కాపాడిన రెవిన్యూ అధికారి ప్రసాద్

కోదాడ : అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో సాటి మనుషులే కష్టాల్లో ఉన్నారంటే పట్టించుకోని ఈ రోజుల్లో ఆ అధికారి చేసిన పని చూస్తే మానవత్వం ఇంకా బతికే ఉంది అనిపిస్తోంది.తమ కళ్ల ముందు ప్రమాదంలో చిక్కుక్కున్న జీవుల ప్రాణాలు కాపాడారు ఆ అధికారి.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కుక్క కాటుకు ప్రాణాలు కోల్పోతున్నారని,గాయాలపాలవుతున్నారని తరచుగా వార్తలు వింటున్నాం..కానీ ఆ కుక్కల పట్లనే ఈ అధికారి తమ మానవత్వం చాటాడు.తనకు ఎమైనా హాని చేస్తుందేమోనని భయపడకుండా ఆ మూగజంతువులను రక్షించాడు.వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలో తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలు నూతనంగా నిర్మిస్తున్న క్రమంలో పిల్లర్ల కోసం గుంతలు తీశారు.అటువైపుగా వెళ్ళిన రెండు కుక్క పిల్లలు గుంతలో పడిపోయాయి.అది గమనించిన రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ మానవత్వం చాటి గుంతలోకి దిగి కుక్క పిప్పల్ని కాపాడి బయటకు తీసుకు వచ్చారు.అధికారి చేసిన సాహసాన్ని స్థానికులు మెచ్చుకుంటున్నారు.మూగజీవాల పట్ల ఆయనకు ఉన్న ప్రేమను అందరూ అభినందించారు.

# దళాలను నమ్మి మోసపోవద్దు



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

రైతులు కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పొందాలని,దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలోనే కొనుగోలు చేయాలనితాసిల్దార్ మాలతి అన్నారు. బుధవారం మండలంలోని గవ్వలపల్లిలోసహకార సంఘం ద్వారా వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం తాసిల్దార్ మాలతి మాట్లాడుతూ, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తరని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన రెండు నుంచి మూడు రోజులలోపే రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని, వరి ధాన్యానికి మద్దతు ధర 2388 రూపాయలను అందిస్తారని, అలాగే సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా 500 బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ చెన్న గౌని కృష్ణ గౌడ్, యాదవరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు,సీఈవో బాలకృష్ణయ్యలు రైతులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

-అంబేద్కర్ సంఘం నాయకులు



మెదక్ జిల్లా,చిన్నశంకరంపేట అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)

దేశ ఉప ప్రధాని సంఘసంస్కర్త బాబు జగజీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కోసం ఐదు గుంటల భూమిని కేటాయించాలని అదనపు కలెక్టర్ నాగేష్ కు అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు వినతిపత్రం అందించారు.చిన్నశంకరంపేట మండల కేంద్రంలో సబ్స్టేషన్ ఎదురుగా భారత దేశ ఉప ప్రధాని సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కోసం 5 గుంటల భూమినీ కేటాయించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తిగల రామచంద్రం జై భీమ్ సంఘం జిల్లా అధ్యక్షులు పాతూరి రాజు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉషన్న గల్లా మురళి మాదిగ అంబేద్కర్ సంఘం నాయకులు కర్నే సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



అనంతగిరి : అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)

అనంతగిరి మండల పరిధిలోని పలుగ్రామాల్లో ఐకేపీ ద్వారా ఎర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ తహసిల్దార్ హిమబిందు,ఎంపీడీఓ హారిసింగ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, సొసైటీ ల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని,బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని తహసీల్దార్,ఎంపీడీఓలు తెలిపారు.అనంతరం ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతికి పాటు పడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో అందె సతీష్, ఏటఎం సౌజన్య,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,గునుకుల గోపాల్ రెడ్డి,భానోత్ బాబునాయక్,డా.ముత్తీ నేనీ కోటేశ్వరరావు,దేగ కొండయ్య,రాఘవ రెడ్డి,అనిల్ రెడ్డి, వేనుపల్లి చిన్న వెంకటయ్య, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# బ్యాంకురుణాలపై అవగాహన



సదాశివనగర్, అక్టోబర్22,(తెలంగాణ పత్రిక)

సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆటోలపై బ్యాంక్ కల్పిస్తున్న సదుపాయాలపై ఆటోలకు స్టిక్కర్లు వేసి అవగాహన కల్పించారు.గృహ నిర్మాణలపై బ్యాంక్ అందజేస్తున్న తక్కువ వడ్డీ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అత్యధిక తక్కువ వడ్డీ రేటు అందిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అన్నారు.బంగారు అభరణాలపై సైతం తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అడ్లూరు ఎల్లారెడ్డి బ్రాంచ్ నందు సంప్రదించాలన్నారు.మండలంలోని పద్మజివాడి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో మేనేజర్ అనూష ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన కల్పించారు.

## పండగ వాతావరణనీ తలపించిన, మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, జన్మదిన వేడుకలు..

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 22,( తెలంగాణ పత్రిక )



శేరిలింగంపల్లి నియోజకవర్గం లోనీ లింగంపల్లి డివిజన్ మస్జిద్ బండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, జన్మదిన వేడుకలు పండగ వాతావరణనీ తలపించింది మజీద్ బండ గ్రామంలోని ప్రధాన దారినా ఉన్న తన నివాసం వద్దకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని వివిధ పార్టీల నేతలు మరియు ఇతర సంఘాల నేతలు నియోజకవర్గంలో పాత్రికేయ మిత్రులు మారబోయినా అనిల్ కుమార్ యాదవ్, అభిమానులు పెద్ద ఎత్తున గజమాలతో ర్యాలీ గా రావడంతో మజీద్ బండ గ్రామంలోని ప్రధాన దారిలో ఉన్న తన నివాసం వద్ద జన సంద్రోహంతో కిక్కిరిసిపోయింది, అనిల్ కుమార్ యాదవ్, అభిమానులు తాము అభిమానించే వ్యక్తి జన్మదినానీ పండగల జరుపు కున్నారు ..

# రైతుల అభ్యున్నతికి కృషి



ముధోల్: 22అక్టోబర్(తెలంగాణ పత్రిక)

రైతుల అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనిగ విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు శనిగ విత్తనాలను సబ్సిడీ ద్వారా 25 కిలోల బస్తా రూ.1500 తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశం పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు రావు పటేల్, మండల వ్యవసాయ అధికారి రచన, మండల బిజెపి అధ్యక్షులు కోరీ పోతన్న, నాయకులు లక్ష్మీ నర్సాగౌడ్ గౌడ్ తాటివార్ రమేష్, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## 5000 రూపాయలు ఆర్థిక సహాయం



ఏటూరునాగారం, (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 22,, జిల్లాబ్యూరో,

ములుగు జిల్లా, ఎటూరునా గారం,మండలం గ్రామంలో,కోటగిరి లక్ష్మి, దశ దిన, కర్మ కు, మాజీ యం. పి. టి సీ, తూరం పద్మ, మరియు 13వ వార్డు సభ్యులు జగన్నాధం నాగసాగర్, హాజరై, మరణించిన లక్ష్మి, కుట్టుంబానికి, 5000రూపాయలు, ఆర్థిక సహాయం, ఏందించిన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పింగిలి కమలాకర్ రెడ్డి, మరియు చిన్నిపెల్లి నాగరాజు, బూర వెంకన్న,నునావత్ భరత్, కందుకూరి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా కొత్తగూడలో కొమరం భీమ్ జయంతి వేడుకలు

-నివాళులు అర్పించిన పంచాయిరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం లో కొముంరం భీం జయంతి సందర్భంగా, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి సీతక్క కు తదానంతరం ఆమె మాట్లాడుతూ.... ఆదివాసీల ఆత్మగౌరవం కోసం, భూమికోసం, భుక్తి కోసం పోరాడిన అమరవీరుడు, నేడు ఆదివాసులకు పోరాట ఫలాలను అందించిన ధీరుడు, కొముంరం భీం గోండు బొబ్బిలి, ఆదివాసీల సమాజానికి హక్కులను సాధించిన మహావీరుడు, జల్ జంగల్ జమిన్ నినాదంతో సర్కార్ ను గడగడ లాడించిన ధీరుడని, వారి ఆశయ సాధన కోసం ఆదివాసీలు పోరాటాలు చేయాలి ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కొముంరం భీమ్ నిలువెత్తు విగ్రహాన్ని ఆదివాసీలు ఆవిష్కరించుకునే ఆవశ్య కథ ఎంతైనా ఉందని గుర్తు చేశారు. జై ఆదివాసి జై జై కొమరం భీమ్ అంటూ నినాదాలు ఆదివాసీలకు ఉచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల ఆదివాసీల సంఘాలు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ధర్మారం




యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక వారి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించడం జరిగింది ,.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక వ్యవస్థాపక అధ్యక్షులు రేషవేణి మహేష్ యువశక్తి యూత్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల అనంతరం ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులు అర్పించారు. యువశక్తి యూత్ ఉపాధ్యక్షులు రిషి మాట్లాడుతూ 1959లో భారత్ చైనా సరిహద్దులో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు కరుణాకర్ కుమారస్వామి నవీన్ లక్ష్మణ్ మహేందర్ శ్రీకాంత్ రాకేష్ యువశక్తి యూత్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ నితిన్ మహేష్ రాకేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాలెస్ హొటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి-సిపిఎం

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక



ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం శివారులో గల ప్యాలెస్ హొటల్ యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ కిషన్ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, “గత నాలుగు సంవత్సరాలుగా ప్యాలెస్ హొటల్ యాజమాన్యం అక్రమంగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తోంది. డోయన్స్ కౌంటీ వెంచర్ 60 ఫీట్ల రోడ్డు ను కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్లు వేసి యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు” అని ఆరోపించారు. అతను మరింతగా మాట్లాడుతూ, “హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ మంజీరా పైప్‌లైన్ కిందుగా వెళ్లే ప్రాంతంలో మట్టి రోడ్డు వేసి సుమారు 20 గుంటల భూమిలో పార్కింగ్ చేస్తున్నారు. వీటికి ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. ట్రేడ్ లైసెన్స్ కూడా రెన్యువల్ చేయించలేదు. దీంతో మున్సిపల్ ఆదాయం కోల్పోతోంది” అని తెలిపారు. అలాగే హొటల్ నుండి వచ్చే మురుగు నీటిని పక్కనే ఉన్న కుంటలోకి విడుదల చేస్తున్నారని, ఇంత పెద్ద హొటల్‌కి ఈటీపీ ప్లాంట్ లేకపోవడం నిర్లక్ష్యమని విమర్శించారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారం కొనసాగిస్తున్న ప్యాలెస్ హొటల్ యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు శాంత్‌కుమార్, పోచయ్య, రాజు, నర్సింలు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లి లో ఘనంగా సదర్ ఉత్సవాలు

- యాదవుల సంస్కృతి , సంప్రదాయాలు,
- ఐక్యతకు ప్రతీక సదర్ ఉత్సవాలు.
- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 22.






దీపావళి పండుగ తర్వాతి రోజున జరుపుకునే సదర్ ఉత్సవాలలో భాగంగా ఈరోజు నియోజకవర్గంలో చందా నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎంక్లేవ్, వేముకుంట, మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ గ్రామం, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని దర్గా గ్రామం , నలగండ్ల గ్రామాలలో నిర్వహించిన సదర్ ఉత్సవాలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి మరియు సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను చాటే గొప్ప వేడుక అని ,సదర్ ఉత్సవాలలో మనకు జీవనోపాధిని కల్పించే పశువులను పూజించుకోవడం ఆనందించదగ్గ విషయం మని, యాదవులందరూ ఒక్కటే అని చాటి చెప్పే సదర్ పండుగ 1956 లో మొదలై ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరగటం అభినందనీయమని, ఈ సదర్ ఉత్సవం మనందరి జీవితాలలో ఆనందాన్ని, ఐక్యతను నింపాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కాలనీల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్తీక మాసం వేడుకలు ఘనంగా ప్రారంభం

-బీరంగూడలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో కార్యక్రమాలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక



కార్తీక మాసం వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కూడా మాసం తొలి రోజు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు, హారతులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తి సౌరభాలతో మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మధుపతి మాట్లాడుతూ “ఈ దేవాలయం ఆరో శతాబ్దానికి చెందినదని, బృగు మహర్షి ఇక్కడ తపస్సు చేశారని పూరాణాల్లో ప్రస్తావన ఉంది. ఇక్కడి నుండి శ్రీశైలానికి సొరంగ మార్గం ఉందని చెబుతారు” అన్నారు. కార్తీక మాసం నెలరోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. భక్తులు విరివిగా పాల్గొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీర్వాదం పొందాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 22.



బోధన్ కోర్టు నందు సెకండ్ క్లాస్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరచగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడైన చంద్రకాంత్ అనే వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని కోటగిరి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. సునీల్ తెలిపారు.